RNI NO:TELTEL/2017/74161 www.janavijayam.com

# జన విజయం
# JANA VIJAYAM

**మీరు జర్నలిస్టుగా పని చేస్తారా?**

రెండు తెలుగు రాష్ట్రాల నుండి జనవిజయం వారపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్, నియోజకవర్గం ఇన్‌చార్జ్, మండల రిపోర్టర్‌లు కావలెను.

సంఘటనను వార్తగా మలచే తెలుగు భాషా ప్రావీణ్యం ఉంటే చాలు.

18సం. పైన వయసు కలిగియుండి జర్నలిజం పట్ల ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

మీ వివరాలను పంపించాల్సిన చిరునామా:

వాట్సాప్ నెంబర్ : 9866925937

మెయిల్ ఐ.డి : janavijayam@gmail.com

ఖమ్మం | సంపుటి : 9 | సంచిక : 3 | 19 - 25 అక్టోబర్, 2025 | ఎడిటర్ : పల్లా కొండల రావు | పేజీలు : 8 | వెల : రూ. 15.00

KHAMMAM | Volume : 9 | Issue No : 3 | 19 - 25 October, 2025 | EDITOR : PALLA KONDALA RAO | PAGES : 8 | RS : 15.00



## గతాన్ని మరచి మాట్లాడొద్దు

### పాక్ కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక

**లక్నో,,అక్టోబర్,18:** పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితే చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరిక లు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్ద ని హెచ్చరించారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది పాక్‌ని హెచ్చరించా రు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధా ని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికిఅప్పగించారు. ఈసందర్భంగాసైన్యం పరాక్ర మం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధు నాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్‌బృందం ఒక నెలలోనే రెండుదే శాలతో రూ. 4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ. 3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ. 5వేలకోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని వెల్లడించారు.



## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

### - అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
### - మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ,అక్టోబర్,18:** ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగు తున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమ యంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్క రణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రు లు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావర ణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్క రణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదే విని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని.. వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడు తూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియో గం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు.




## జూబ్లీహిల్స్ పోల్స్ ఆసక్తికరం

**హైదరాబాద్, అక్టోబరు 18,:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం రసవత్తరంగా సాగుతుంది. ఇప్పటికే నామినేషన్లు వేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంకా మూడేళ్లు సమయం ఉండటంతో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రజల వద్దకు వెళుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలుపు రెండు పార్టీలకు ఎక్కువ అవసరంగా కనిపిస్తుంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ లకు ఈ గెలుపు అవసరం అని ఆ మేరకు నాయకులు శక్తివంచన లేకుండా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.... బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కావడంతో ఉప ఎన్నికల్లోనూ తమ స్థానాన్ని నిలటెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తుంది. అందుకే మరణించిన మాగంటి గోపీనాధ్ సతీమణి సునీతను అభ్యర్థిగా ఎంపిక చేసింది.



## రేవంత్ సర్కార్ ను ముంచుతున్న ఇగోలు

హైదరాబాద్, : అందరూ సీనియర్ లీడర్లే. గతంలో మంత్రులుగా పని చేసిన వాళ్లు కొందరు.. కొత్తగా అమాత్య పదవిలో కొనసాగుతున్న వాళ్లు ఇంకొందరు. కానీ సీనియర్ల మధ్య ఇగో పంచాయితీ. జూనియర్లు అంటే చిన్న చూపు అన్నట్లుగా ఉందట.. తెలంగాణ క్యాబినెట్ మినిస్టర్ల లొల్లి. ఒక మంత్రి అయిపోగానే మరో మంత్రి రచ్చకెక్కి ఇష్యూ చేస్తుండటంతో..ప్రభుత్వం, పార్టీకి డ్యామేజ్ జరుగుతుందని సీఎం రేవంత్ సీరియస్ అవుతున్నారట. ఇలా అయితే కుదరదు. ఇక నుంచి యాక్షనే అంటున్నారట. మంత్రులను గాడిన పెట్టేందుకు సీఎం రేవంత్ ఏం చేయబోతున్నారు? అమాత్యులపై చర్యలు అంటే ఎలా ఉండబోతు న్నాయి? తెలంగాణలో మంత్రుల మధ్య కొట్లాటలు.. ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి పరువు సమస్యగా మారాయి. రెండేళ్లైనా నిండక ముందే..మంత్రులు గొడవలకు దిగడం.. సర్కార్ ఇమేజ్‌కు డ్యామేజ్ చేస్తుందని టాక్. అమాత్యుల గిల్లి కజ్జాలపై సీరియస్‌గా ఉన్న సీఎం రేవంత్..మంత్రులను గాడిన పెట్టడంపై దృష్టి పెట్టారట. మొన్న పొన్నం, అడ్లూరి..నిన్న కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..ఇప్పుడు వివేక్ ఎంట్రీతో..అడ్లూరితో వివాదంపై రచ్చ.ఇలా రోజుకో ఇద్దరు మంత్రుల వివాదం న్యూస్ హెడ్‌లైన్‌గా మారి ప్రభుత్వానికి హెడెక్‌గా మారిందట. పైగా డైరెక్టుగా అధిష్టానం పెద్దలకే ఒకరిపై మరొకరు కంప్లైంట్ చేసుకుంటుండటం కూడా ప్రభుత్వాన్ని బజారున పడేస్తుందన్న భావనలో ఉన్నారట సీఎం రేవంత్.



## కొండాను కాపాడిన బీసీ నినాదం

**వరంగల్, హైదరాబాద్, అక్టోబరు 18:** తెలంగాణ దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో ఇరుక్కోవడం, తర్వాతా ఆ వివాదం సద్దుమణగడం కొంతకాలం నుంచి రివాజుగా మారింది. అయితే, మాజీ ఓఎస్టీ సుమంత్ వ్యవహారం ఆమె పదవీ గండం వరకు దారి తీసిం ది. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి వదవి నుండి సురేఖ ను తప్పించాల న్న గట్టి పట్టుదలతో ఉన్నారన్న వార్తలు వచ్చా యి. ఇదే పరిస్థితుల్లో కొండా సురేఖ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ పిలిచి మాట్లాడడం జరిగింది. మాజీ ఓఎస్డీ సుమంత్ దక్కన్ సిమెంట్ ప్రతినిధు లను గన్ పెట్టి బెదిరించారన్న ఆరోప ణలు వచ్చాయి. ఇదే క్రమంలో సుమ ంత్ ను విచారణ నిమిత్తం అదుపులో కి తీసుకునేందుకు టాస్క్ ఫోర్స్ పోలీసులు కొండా సురేఖ నివాసానికి రావడం, అక్కడ సురేఖ కుమార్తె సుష్మి త వారిని అడ్డగించడం జరిగింది.



## ప్రశాంతంగా బీసీ బంద్

### ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన
### బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
### బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు

**హైదరాబాద్,అక్టోబర్,18:** బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరనస చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉ ప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలుఅడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది.




## మంథని నియోజకవర్గంలో బీసీ సంఘాల బంద్ విజయవంతం

**మంథని,అక్టోబర్ 18:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో తెలం గాణలో శనివారం బంద్ కొనసాగుతోంది. బీసీ సంఘాలు 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఇచ్చిన పిలుపునకు మంథని నియోజకవర్గంలో అనూహ్య స్పందన లభించిం ది. బంద్ ప్రభా వంతో ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపో గా, వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు సైతం ఎక్కడికక్కడ ఆగిపోగా మంథని నియోజక వర్గంలో బంద్ విజయవంతమైంది.

-మూతపడిన దుకాణాలు.. స్తంభించిన జనజీవనం
-బంద్‌కు బీఆర్ఎస్,బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ సహా పలు పార్టీలు, సంఘాల మద్దతు

# కోమటిరెడ్డి అసంతృప్తి..!



నల్గొండ, అక్టోబరు 17: పార్టీ కోసం ఆస్తులు అమ్ముకున్నా, ప్రయోజనం దక్కలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి దక్కకపోవడంతో కాంగ్రెస్ అధిష్టానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీని కాపాడేందుకు ఆస్తులు అమ్ముకున్నాను కానీ పార్టీ తనను మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన నలుగురికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవులు ఇచ్చారు, కానీ తనకు మాత్రం మంత్రి పదవి ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. తనతో పాటు బీజేపీ నుండి వచ్చిన వివేక్ వెంకటస్వామిని కూడా మంత్రి పదవి వరించింది, వివేక్ కుమారుడు గడ్డం వంశీకి పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇచ్చారు కానీ పార్టీ కోసం ఎంతో చేసిన తనను పక్కన పెట్టారని ఆరోపించారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని ఎంతో కష్టపడ్డాను. అయినా కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి మోసం చేశారు. ఎంపీ ఎన్నికల సమయంలోనూ భువనగిరి స్థానాన్ని గెలిపిస్తే మంత్రి పదవి అని మరోసారి హామీ ఇచ్చారు. నాకు మంత్రి రాకుండా కొందరు నేతలు అడ్డుకుంటున్నారు. అధిష్టానం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రయోజనాలు దక్కాలని' మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.ప్రతి రాష్ట్రంలో వైన్స్ షాపు నిర్వాహణకుగానూ ఎక్సైజ్ శాఖ నిబంధనలు పాటించాలి. అయితే మునుగోడు నియోజకవర్గంలో తాను చెప్పే విషయాలు పాటించాలంటూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సొంత నిబంధనలు ఖరారు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో సంచలనంగా మారడం తెలిసిందే. నియోజకవర్గంలోని మునుగోడు, గట్టుప్పుల్, నాంపల్లి, చండూరు, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పుల్, సంస్థన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాడానికి కొన్ని కండీషన్లు పెట్టారు. ముఖ్యంగా మండలానికి చెందినవారే మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వారు టెండర్లు వేయువద్దని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో వైన్ షాపులకు టెండర్లు వేసే వారు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకే మద్యం విక్ర యించాలి. వైన్ షాపులు ఊరి బయట ఉండాలి. వైన్స్ షాపుల్లో సిట్టింగ్ నడపకూడదు. బెల్ట్ షాపులకు వైన్స్ షాపులు మద్యం అమ్మకూడదు. అసలు టెండర్లు వేసే సమయంలో ఎలాంటి సిం డికేట్ ఉండొద్దు అని కోమటిరెడ్డ రాజగోపాల్ రెడ్డి కండీషన్లు పెట్టారు. ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయడం, జీవన ప్రమాణాలు పెం చడంతో పాటు బెల్ట్ షాపుల నిర్మూలన, మహిళా సాధికారతే తన లక్ష్యమని ఉద్దేశాన్ని స్పష్టం చేశారు. తన కండీషన్లు, సూచించిన విషయాలు ఎవరిని ఇబ్బంది పెట్టాలని కాదని, మునుగోడు నియోజకవర్గ ప్రజలు, యువత మద్యం మత్తును వదిలాలి.. అందరూ ఆర్థికంగా ఎదగాలన్నది తన కోరిక అన్నారు.

# 25 నుంచి కవిత యాత్ర



నల్గొండ,అక్టోబరు 17: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, ప్రభుత్వ హామీల అమలుపై దృష్టి సారించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర' చేపట్టనున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ యాత్ర ప్రారంభం కానున్నట్లు జాగృతి నాయకులు అధికారికంగా వెల్లడించారు. యాత్రకు సంబంధించిన కార్యాచరణపై చర్చించేందుకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా జాగృతి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి రాష్ట్ర నాయకులు కోల శ్రీనివాస్, నరేష్, అర్చన సేమపతి హాజరయ్యారు. యాత్రను విజయవంతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై జిల్లా ముఖ్య నాయకులతో వీరు సమీక్ష నిర్వహించారు.సామాజిక తెలంగాణ సాధన, బీసీ రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో కవిత ప్రజలముందుకు వెళ్లనున్నారని నాయకులు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ... నిరుద్యో గులు, రైతులు, మహిళలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్యతో పాటు రాష్ట్ర స్థాయి నేతలు ముస్తఫా, రామకోటి, రాము యాదవ్, నవీన్ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరీ సుమంత్...?!

హైదరాబాద్,అక్టోబరు 16: ఎవరీ సుమంత్..? ఒక మంత్రిని వివాదంలోకి లాగిన ఈ వ్యక్తి ఎవరు? కొండా సురేఖ మంత్రి పదవికి ఎసరు తెచ్చిన ఈ సుమంత్ పై వచ్చిన ఆరోపణలేంటి? ఎందుకు సుమంత్ కోసం పోలీసులు వెతుకుతున్నారు? ఏకంగా కొండా సురేఖ ఇంటికి పోలీసులు అర్ధరాత్రి ఎందుకు వచ్చారు? అన్న అనుమానాలు ఇవాళ సర్వత్రా నెలకొన్నాయి.తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా సుమంత్ పని చేస్తుండేవారు. కొండా సురేఖ అటవీ, దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఆ శాఖ నోట్ ద్వారా సుమంత్ మంత్రి వద్ద ఓఎస్డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ)గా చేరారు. మంత్రి రోజువారీ కార్యక్రమాలను ఓఎస్డీగా చూస్తుంటారు. అయితే, సుమంత్ పై వచ్చిన అవినీతి, బెదిరింపు ఆరోపణలు ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారాయి. కొండా సురేఖ ఓఎస్డీగా పని చేస్తోన్న సుమంత్ పై ప్రధాన ఆరోపణ గన్ తో బెదిరించడం. హుజూర్ నగర్ నియోజకవర్గంలోని దక్కన్ సిమెంట్స్ కంపెనీ ప్రతినిధులను బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ వ్యవహారం అంతా సీఎం రేవంత్ రెడ్డిసన్నిహితుడుగా పేరొందిన రోహిన్ రెడ్డి కార్యాలయంలో ఈ బెదిరింపు వ్యవహారం జరిగినట్లు ప్రచారం సాగుతోంది. అయితే, ఈ ఘటనపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎంకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఈ గన్ బెదిరింపు వ్యవహారం సీఎం రేవంత్ రెడ్డి చెవిన పడటంతో, ఆయన ఆదేశాల మేరకు అంతర్గత విచారణ జరిపినట్లు సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. ఇది నిజమని తేలడంతో, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో పని చేస్తూ మంత్రి కొండా సురేఖ వద్ద డిప్యూటేషన్ లో ఓఎస్డీగా పని చేస్తున్న ఆయన్ను తక్షణ విధుల నుంచి ఉన్నతాధికారులు అక్టోబర్ 14వ తేదీన తప్పించారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది.ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు విచారణ చేపట్టారు. విధుల నుండి ప్రభుత్వం తొలగించగానే సుమంత్ అదృశ్యమయ్యారు. ఆయన ఆచూకీ తెలుసుకునేందుకు టాస్క్ ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. అక్టోబర్ 15 అర్ధరాత్రి హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో ఉన్న మంత్రికొండా సురేఖనివాసంలో ఉన్నారని సమాచారం రావడంతో, టాస్క్ ఫోర్స్‌పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అయితే, ఆ సమయంలో కొండా సురేఖ కుమార్తె సుష్మిత పోలీసులను గేట్ వద్దే అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. వారెంట్ లేకుండా ఇంట్లోకి ఎలా వస్తారని నిలదీశారు. సుమంత్ అరెస్టుకు కారణాలేంటని ప్రశ్నించారు. ఇది జరుగుతుండగానే మంత్రి కొండా సురేఖతన కారులో సుమంత్ ను ఎక్కించుకుని అక్కడి నుండి వెళ్లిపోయారని ప్రచారం సాగింది. దీంతో ఈ వ్యవహారం రాజకీయ మ లుపు తిరిగింది. అసలు ఈ వ్యవహారంలో సీఎం పాత్ర ఉందని, ఆయనే గన్ పంపారని, సీఎం సన్నిహితుడు రోహన్ రెడ్డినే అడగాలంటూ సుష్మిత చేసిన ఆరోపణలతో ఈ వివాదం మరింత ముదిరింది. ఏది ఏమైనా, కొండా సురేఖ మాజీ ఓఎస్డీ వ్యవహారం ఇప్పుడు కొండా సురేఖ వేటుకు కారణం కానుందా? అన్న చర్చ సర్వత్రా సాగుతోంది.

# మీడియా ముందుకు వెళ్లొద్దు...!

## - మంత్రి కొండా సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్



హైదరాబాద్, అక్టోబరు 16 :"మీడియా ముందుకు వెళ్లవద్దు. కూర్చుని మాట్లాడుకుందాం" అని తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండాసురేఖకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి సూచించినట్లు సమాచారం. ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి నటరాజన్ సూచించారుకొండా సురేఖ ఓఎస్డీగాఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతలనుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారనే సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడకి చేరుకున్నారు.కొండా సురేఖ కుమార్తె సుష్మిత పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా సుష్మిత ఆగ్రహం వ్యక్తం చేశారు.తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో నటరాజన్ మాట్లాడినట్లు సమాచారం.

# వివాహేతర బంధం కోసం... అలా చంపేశారు

మహబూబ్ నగర్, అక్టోబరు 15: పాలమూరు జిల్లాలో ఓ మాంత్రిక మరాఠీ పెద్ద మాయే చేయబోయాడు. బంగారం పోయిందని వచ్చిన ఓ దంపతుల పచ్చని సంసారంలో చిచ్చు పెట్టాడు. మాయమాటలు చెప్పి మహిళను లొంగ దీసుకొని.. ఆ తర్వాత అడ్డుగా ఉన్నాడని ఆమె భర్త అడ్డును తొలగించుకునేందుకు ఘాతుకానికి పాల్పడ్డాడు. మద్యం పేరుతో మర్డర్ స్కెచ్ వేసి.. యాక్సిడెంట్ కేసు గా చిత్రీకరించాడు. ఎక్కడో తేడా కొట్టి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మాంత్రిక మరాఠీ మర్డర్ ప్లాన్ అట్టర్ ఫ్లాప్ అయ్యింది.నాగర్ కర్నూల్ మండలం గుడిపల్లి శివారులో రోడ్డు ప్రమాద ఘటనలో వ్యక్తి మృతి మిస్టరీ వీడింది. జరిగింది రోడ్డు ప్రమాదం కాదని.. హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని పోలీసుల విచారణలో తేలింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడుతో కలిసి భార్యే ఈ దారుణానికి స్కెచ్ వేసింది. ఇక చేసిన హత్య నుంచి తప్పించుకునేందుకు యాక్సిడెంట్ గా మార్చారు. నాగర్ కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన మైనగాని రాముకు పెద్దకొత్తపల్లి మండలం వెనచర్ల గ్రామానికి చెందిన మానసతో 14 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. గడచిన కొన్నాళ్లుగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటూ ప్లంబర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.వీరికి ఇద్దరు మగ పిల్లలు, ఒక కూతురు సంతానం. పిల్లలను నాగర్ కర్నూల్ లోనే చదివించుకుంటూ సాఫీగా సాగుతున్న వీరి సంసారంలో భార్య వివాహేతర సంబంధం చిచ్చు పెట్టింది.సుమారు ఆరు నెలల క్రితం రాము నివాసంలో చోరీ జరిగింది. ఇంట్లో ఉన్న బంగారాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. అయితే ఎవరు ఎత్తుకెళ్లారో తెలుసుకునేందుకు భర్త రాముతో కలిసి భార్య మానస నాగర్ కర్నూల్ మండలం పెద్దముదునూరు గ్రామంలోని మంత్రగాడు సురేష్ గౌడ్ ని సంప్రదించింది. అనంతరం ఇదే విషయంలో తరచూ మానస సురేష్ ను కలవడంతో ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం ముడిపడింది. ఈ విషయం భర్త రాముకు తెలియడంతో అనేక మార్లు గొడవలు జరిగాయి. ఈ క్రమంలో తమవివాహేతర బంధానికి భర్త రాము అడ్డుగా ఉన్నాడని అంతమొందించాలని ప్లాన్ వేసుకున్నారు భార్య మానస, ప్రియుడు సురేష్.. ఇందుకోసం ప్రియుడు సురేష్ వద్ద పనిచేసే పాలేరు, అతని బావమరిది తో ఒక్కొక్కరికి రూ. 2. 80లక్షల ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మొత్తాన్ని సైతం రాము మరణాంతరం వచ్చే రైతు బీమా ద్వారా వచ్చే డబ్బులను ఇచ్చేందుకు మానస అంగీకారం తెలిపింది. ఇక రాము ను హత్య చేసేందుకు అదును కోసంనిందితులతో కలిసి భార్య మానస, ప్రియుడు ఎదురుచూ శారు.. బంధువుల పెళ్లి నిమిత్తం నాలుగు రోజులు నాగర్ కర్నూల్ మండలం గుడిపల్లికివెళ్తున్నాం అని.. ఈ సమయంలోనే భర్త రాముని హత్య చేయాలని ప్రియుడు సురేష్ కు తెలిపింది భార్య మానస.. ఇక ఇదే అదునుగా భావించిన సురేష్? రాముకు కాల్ చేసి మద్యం సేవిద్దామని తన ఫామ్ హౌస్‌కి రావాలని పిలిచాడు. రాము, సురేష్ తో పాటు నిందితులు బాల పీరు, హనుమంతు సైతం మద్యం పార్టీలో ఉన్నారు.

# జిమ్‌లో స్టెరాయిడ్స్

విజయవాడ, అక్టోబరు 15 : అదో జిమ్.. చాలామంది ఉదయాన్నే అక్కడకు చేరుకుని వ్యాయామాలు చేస్తున్నారు.. ఈక్రమంలోనే.. పోలీసులు ఎంట్రీ ఇచ్చి తనిఖీలు చేయడం మొదలు పెట్టారు.. దీంతో అక్కడ ఏం జరుగుతోందనన్న టెన్షన్ మొదలైంది.. కట్ చేస్తే.. భారీగా స్టెరాయిడ్స్ లభ్యమయ్యాయి.. ఈ షాకింగ్ ఘటన విజయవాడలో చోటుచేసుకుంది.. జిమ్ లో పోలీసులు పెద్ద ఎత్తున స్టెరాయిడ్స్ ను స్వాధీనం చేసుకోవడం సంచలనంగా మారింది.

విజయవాడలోని ఎనీటైమ్ ఫిట్నెస్ సెంటర్‌లో రసూల్ అనే యువకుడు జిమ్‌కి వచ్చే యువతకు స్టెరాయిడ్స్ సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నగరంలోని పలు జిమ్‌లకు కూడా రసూల్ స్టెరాయిడ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తించారు. సమీర్ అనే హెల్త్ సప్లిమెంట్స్ అమ్మే సునీల్ వ్యక్తితో కలిసి స్టెరాయిడ్స్ అమ్ముతున్నట్లు తేలింది.

దీంతోఈగల్, టాస్క్‌ఫోర్స్ పోలీసులుఎనీటైమ్ ఫిట్నెస్ సెంటర్‌లో సంయుక్తంగా దాడులు చేశారు.. ఈ తనిఖీల్లో భారీగా స్టెరాయిడ్స్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.సమీర్, సునీల్ జిమ్‌లల్లో యువకులకు స్టెరాయిడ్స్ సరఫరా చేస్తున్నట్లు పక్కా సమాచారంతో ఈగల్, టాస్క్‌ఫోర్స్ బృందాలు సంయుక్తంగా ఈ దాడులు చేసినట్లు అధికారులు తెలిపారు. పరారీలో ఉన్న సమీర్ స్నేహితుడు సునీల్ కోసం పటమట పోలీసులు గాలిస్తున్నారు. కాగా.. విజయవాడలో భారీగా స్టెరాయిడ్స్ పట్టుకోవడం కలకలం రేపింది.

# అలా అయితే మనం కూడా 11 సీట్లకే పరిమితం

## మంత్రి నారాయణ సంచలన వ్యాఖ్యలు...!

నెల్లూరు,అక్టోబరు 15: ఆంధ్రప్రదేశ్‌లో కూటమిలోని కొందరు నేతల ప్రకటనలు అధిష్ఠానాలను ఇబ్బంది పెడుతున్నాయి. ప్రభుత్వంలోని శాఖలపై చేస్తున్న కామెంట్స్ ఆందోళనకరంగా ఉంటున్నాయి. ఈ మధ్య నెల్లూరు మేయర్ కోటం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారాన్ని రేపాయి. రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయని, మంత్రి పట్టించుకోవడం లేదంటూ హాట్ విమర్శలు చేశారు. దీనిపై ఆ జిల్లా మంత్రి నారాయణకు మంత్రి నాదెండ్ల ఫోన్ చేశారు. కూటమిలో తాము ఉన్నామా లేమా అని ప్రశ్నించారు. ఇదంతా మీరే చేయిస్తున్నారా అని అడిగినట్టు తెలుస్తోంది. దీనిపై జిల్లా నేతలతో మంత్రి నారాయణ మీటింగ్ పెట్టారు. ఈ మీటింగ్‌లో నేతలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. దీనికి సంబంధించిన ఆడియో వైరల్‌గా మారుతోంది.అసలు పార్టీ మీటింగ్‌లో నారాయణ ఏమన్నారంటే..." ఒకరి మీద ఒకరు అలిగేషన్ చేసుకుంటూ ఎన్డీఏ పార్టీలను ఇరకాటంలో పెడుతున్నారు. ఇది పార్టీ అధినేత సీరియస్‌గా ఉన్నారు. నేను అందరికీ ఒకటే చెప్తాను. దీని మీద నేను డిస్కస్ చేయను. ఎవరూ ఎక్కడా స్టేట్మెంట్ ఇవ్వద్దు. దీనిపై పార్టీ కూడా ఒక ఇన్స్ట్రక్షన్ ఇచ్చింది. జిల్లా పార్టీ ప్రెసిడెంట్ ప్రమేయం లేకుండా మాట్లాడొద్దు. లేదా పార్టీ ఆఫీస్ నుంచి ఏదైనా స్టేట్మెంట్ ఇవ్వమంటే ఇవ్వండి. పార్టీ ఆఫీస్ నుంచి డేటా పంపించి మాట్లాడమంటే మాట్లాడండి. ఎవరికి వాళ్ళు ప్రిపైడ్ చేసి ఇవ్వద్దు."చాలా మందిని వివిధ కేసుల్లో అరెస్ట్ చేశారని మంత్రి నారాయణ గుర్తు చేశారు. వీటిపై కూడా ఎవరూ మాట్లాడొద్దని స్పష్టం చేశారు. చట్టం తనపని తాను చేసుకుపోతుందని చెప్పుకొచ్చారు. గతంలో ఇలానే ప్రతి విషయంపై మాట్లాడిన వాళ్లు 11 సీట్లకు పరిమితం అయ్యారని గుర్తు చేశారు. మీరు కూడా ఇలా మాట్లాడితే మనం కూడా 11 సీట్లకు పరిమితం కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. "సీఎం చాలా క్లియర్‌గా కేబినెట్‌లో ఆదేశాలు ఇచ్చారు.

మీరు ఎవ్వరు కూడా మాట్లాడొద్దు. చట్టం దాని పైన అది చేసుకుంటుంది. సొసైటీలో అరాచకం ఉండకూడదు. ప్రజా పరిపాలన స్మూత్‌గా ఉండాలి అప్పుడే ఇండస్ట్రీస్ వస్తాయి. లేకుంటే వ్యాపారస్తులు రారు అని మాకందరికీ వెరీ స్ట్రాంగ్ ఇన్స్ట్రక్షన్ ఇచ్చారు. అందుకే ఎవరిని అరెస్ట్ చేసినా మాట్లాడటంలేదు. అదే లాస్ట్ గవర్నమెంట్‌లో అరెస్ట్ చేస్తే ఆ పార్టీలో ఉండే వాళ్ళందరూ పెద్ద రచ్చ చేసేవాళ్ళు. నన్ను అరెస్ట్ చేసినప్పుడు ఓహ్ అని స్పందించారు. సీఎం ఎమ్మెల్యేలకి, క్యాబినెట్ వాళ్ళందరూ ఇచ్చిన ఇన్స్ట్రక్షన్ ఏంటంటే మీరు ఎవ్వరు ఏ స్టేట్మెంట్ ఇవ్వద్దు. ఎప్పుడు ఎవరు ఇవ్వాలో మేమే ఇస్తాం పార్టీ ఆఫీస్ లేదా మేము చెప్తాం లేదంటే పార్టీ ప్రెసిడెంట్ జిల్లా పార్టీ ప్రెసిడెంట్‌కి ఇస్తారు." అని హెచ్చరించారు. ఎన్డీఏ గవర్నమెంట్ మూడు పార్టీలు కలయికతో వచ్చిందని నారాయణ గుర్తు చేశారు. ఈ టైంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జాగ్రత్తగా లేకపోతే ఏం జరుగుతుందో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యవహారమే ఉదాహరణగా నారాయణ చెప్పుకొచ్చారు. "మూడు పార్టీలు కలిసి ఏర్పడిన ప్రభుత్వం. మూడు పార్టీలు ఉన్నప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొన్ని చిన్న లోటుపాట్లు వస్తుంటాయి. నేను కాకినాడ ఇంచార్జి మంత్రిని పిఠాపురంలో పవన్ ఎమ్మెల్యే గెలిచారు. అక్కడ రోజు మన పార్టీ నేతతో వాళ్లకు ఘర్షణ జరుగుతుంది. నా పని ఏందంటే అక్కడ పరిస్థితులు చక్కదిద్దడమే. వర్మ చాలా దూకుడు ఉన్న వ్యక్తి. ఒకసారి ఇండిపెండెంట్ కూడా గెలిచారు. ఆయన స్థానంలో పవన్ పోటీ చేసి విజయం సాధించారు. దీంతో కూటమి నేతలకు వ్యతిరేకంగా మాట్లాడటం మొదలు పెట్టారు. లాస్ట్ త్రీ ఫోర్ మంత్స్ నుంచి అతన్ని జీరో చేశాం. కలిసి ఉన్నప్పుడు స్టేట్మెంట్ ఇవ్వటానికి లేదని చెప్పాం. పార్టీ మాట్లాడంటే మాట్లాడు లేదంటే మాట్లాడొద్దు అని చెప్పాం. ముఖ్యమంత్రి పిలిచి నా ముందే ఇన్స్ట్రక్షన్ ఇచ్చారు. ఇవాళ నుంచి నువ్వు మాట్లాడటం లేదు. లేదంటే నువ్వు వారి మీటింగ్స్‌కు వెళ్లొద్దని చెప్పారు."సూపర్ సిక్స్‌పై జరిగిన ఇంటింటి ప్రచారంలో కూడా తననే పిఠాపురం వెళ్లాలని ముఖ్యమంత్రి చెప్పారని నారాయణ తెలిపారు. "ఇది ముఖ్యమంత్రి ఆలోచన, పార్టీ ఆలోచన. మూడు పార్టీలు కలయిక. ఇంటర్నల్ గా ఒకరి మీద ఒకరు మాట్లాడుకోవద్దు. ఏదైనా ఉంటే నాకు ఇవ్వండి. నేను చూసుకుంటాను. అంతేగాని మీరు ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటే నేను సహించను. నేను ఎలాంటి వ్యక్తినో అందరికీ తెలుసు. చాలా స్మూత్‌గా ఉంటా,అవసరమైతే చాలా రఫ్‌గా మారుతా. ఎవర్నీ లెక్క చేయను. ఈరోజు నన్ను పార్టీలో నిలదీసేలా చేశారు. ఎందుకు కంట్రోల్ చేయలేకపోతున్నావ్ అని నన్ను ప్రశ్నించారు.

# మమ్మల్ని ఏమి చేయలేరు..!

## రేవంత్ పై కొండా కూతురు హాట్ కామెంట్స్..

హైదరాబాద్,అక్టోబరు 16 : తెలంగాణ ప్రభుత్వాన్ని కొత్త వివాదం ఊపేస్తోంది. మంత్రి సురేఖ ఓఎస్డీ సుమంత్ ఓ సిమెంట్ కంపెనీ యాజమాన్యాన్ని బెదిరించారనే ఆరోపణలు రాజకీయ కలకలం రేపుతున్నాయి. అనంతర పరిణామాలతో వివాదంలోకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులను కూడా లాగుతున్నారు మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత. బుధవారం అర్థరాత్రి నుంచి జరుగుతున్న హైడ్రామాలో అనేక పరిణామాలు జరుగుతున్నాయి.ఈ వివాదంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా ఫ్యామిలీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరికొందరు రెడ్లు టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. బీసీలను అణగదొక్కుతున్నారని అన్నారు. ఇందులో కడియం శ్రీహరితోపాటు వరంగల్‌జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలంతా భాగమై ఉన్నారని అన్నారు. ఢిల్లీ పెద్దలు బీసీలను ఎదగాలనే స్పీచ్‌లు ఇస్తుంటే తెలంగాణలో మాత్రం తొక్కుతున్నారని మండిపడ్డారు. రోహిణ్ రెడ్డికి గన్ ఇచ్చింది రేవంత్ రెడ్డి అని, ఆయన చెబితే ఇదంతా జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. సుస్మిత కామెంట్స్ ఏంటంటే....'

'రెడ్డిలు అంతాకలసి మా కుటు ంబం మీద పగ పట్టారు. మా కుటుంబం మీద రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. రోహిణ్ రెడ్డికి చెప్తే రేవంత్ రెడ్డి అతను సుమంత్‌ను పిలిచారు. సుమంత్ వెళ్ళి మాట్లాడి వచ్చేశాడు అంతే. ఈరోజు కేసు పెట్టి, అర్ధరాత్రి మా ఇంటికి పోలీసులను పంపి మా అమ్మను అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి లాయల్‌గా ఉండడమే మేము చేసిన తప్పా.. రేవంత్ రెడ్డి మా కుటుంబం మీద ఎందుకు పడ్డారు. రేవంత్ రెడ్డి అన్నదమ్ములు తిరుపతి రెడ్డికి, కొండల్ రెడ్డికి గన్ మెన్లు ఎందుకు ఉన్నారు అసలు?. వాళ్ళు కాంగ్రెస్ పార్టీ కోసం ఏం చేశారని వాళ్ళకి గన్ మెన్లను ఇచ్చారు."ఇదంతా మేడారం పనుల టెండర్ల నుంచి మొదలైందని సుస్మిత చెప్పుకొచ్చారు. "మా అమ్మ పరిధిలో ఉన్న ఎండోమెంట్ శాఖలో టెండర్ పడితే అది పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయనకు కావలసిన వాళ్ళకు ఇచ్చుకున్నారు. ఆ టెండర్ ఫిజికల్ బిడ్ తెరిచినప్పుడు మా వాళ్ళకు వచ్చినా పొంగులేటి తీసుకున్నారు. మా అమ్మకు ఫోన్ చేసి విత్ డ్రా చేసుకోమని చెప్పారు. మేము ఎందుకు చేసుకుంటాం అంటే మాకు తెలియకుండా వాళ్ళ వ్యక్తికి ఇచ్చుకున్నారు. ఆ టెండర్ మా అమ్మ శాఖ నుంచి వెంటనే రెవెన్యూ శాఖకు బదిలీ చేశారు." అని ఆరోపించారు. తర్వాత ఓ వీడియో రిలీజ్ చేసిన సుస్మిత... పోలీసులు తన ఇంటి చుట్టూ ఉన్నారని బయటకు వచ్చే పరిస్థితి లేదని చెప్పారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కార్యకర్తలు నమ్మని వాళ్ల కోసం నిలడతామని తెలిపారు. ఇందులో అందరి కుట్రలను బహిర్గతం చేస్తామని శపథం చేశారు. తమను ఎవరూ ఏం చేయలేరని పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వాలని డెక్కన్ సిమెంట్స్ కంపెనీ ప్రతినిధుల పాయింట్ బ్లాంక్‌లో గన్ పెట్టి బెదిరించారని కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్‌పై ఆరోపణలు వచ్చాయి. రేవంత్ రెడ్డి సన్నిహితుడు రోహిన్ రెడ్డి ఆఫీసులోనే ఈ ఘటన జరిగినట్టు ప్రచారం జరుగుతోంది. హుజూర్ నగర్ నియోజకవర్గానికి డైరెక్ట్‌గా సంబంధం ఉండటంతో ఈ విషయంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫిర్యాదు చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో ప్రభుత్వం ఆయన్ని రెండు రోజుల క్రితమే విధుల నుంచి తప్పించింది. బెదిరించిన విషయాన్ని తెలుసుకున్న సీఎం... సుమంత్‌ను విచారించాలని సూచించారు. అవసరం అయితే అరెస్టు చేసి ఏం జరిగిందో తెలియజేయాలని చెప్పారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు సుమంత్ కోసం గాలించారు. చివరకు సురేఖ ఇంట్లో ఉన్నట్టు తెలుసుకున్నారు. వెళ్లే సరికి సుస్మిత వారిని అడ్డుకున్నారు. ఈ హడావిడి నడుస్తున్న టైంలోనే సుమంత్‌ను తన కారులో ఎక్కించుకొని సురేఖ మంత్రిక్వార్టర్స్‌కు వెళ్లిపోయారు. ఇప్పుడు సుమంత్‌ను పోలీసులకు అప్పగిస్తారా లేదా, సాయంత్రం జరిగే మంత్రిమండలి భేటీకి వస్తారా లేదా అనేది ఆసక్తిగా మారింది.

# రేవంత్ తో విబేధాలు లేవు...




హైదరాబాద్, అక్టోబరు 16 : బుధవారం రాత్రి మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద హంగామా నడిచింది. ఆమెకు ఓఎస్డీగా ఉన్న సుమంత్ కోసం పోలీసులు వెళ్లడంతో హైడ్రామా మొదలైంది. ఆయన చేసిన తప్పేంటని పోలీసులకు కొండ సురేఖ కుమార్తె సుస్మిత వాగ్వాదానికి దిగారు. ఎఫ్ఐఆర్ కాపీ ఉందా అని ప్రశ్నించారు. తమ ఫ్యామిలీని టార్గెట్ చేస్కున్నారని ముఖ్యమంత్రితోపాటు మంత్రులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి స్పందించారు. అసలు వివాదం ఏంటో తనకు తెలియదని, ఏదైనా ఉంటే నేరుగా ముఖ్యమంత్రి ఇంటికే వెళ్లి మాట్లాడతానని చెప్పారు. తమకు ఆయనతో ఎలాంటి సమస్య లేదని పేర్కొన్నారు. ఈఉదయం మీడియాతో మాట్లాడిన కొండా మురళి, రేవంత్ రెడ్డిని రాజశేఖర్ రెడ్డితో పోల్చి ఆయన అడుగులో అడుగు అయ్యామన్నారు. అలాంటి వ్యక్తితో తమకు విభేదాలు ఎందుకు ఉంటారని ప్రశ్నించారు. తాను ఫామ్‌హౌస్ ఉంటున్నానని ఇంత వరకు జరిగిన గొడవల గురించి తనకు తెలియదని వివరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే " రేవంత్ అంటే గౌరవం. నాకు ఎమ్మెల్సీ ఇస్తామని రేవంత్ చెప్పార. నాకు రేవంత్‌తో ఎలాంటి విభేదాలు లేవు. నేను ఏ మంత్రి చాంబర్‌కు వెళ్లలేదు. సచివాలయంలో అడుగు పెట్టలేదు. ఏమన్నా ఉంటే సీఎం ఇంటికి వెళ్లి మాట్లాడతా. సుమంత్ విషయం నాకు తెలియదు. అని చెప్పారు. తనకు ఫోన్ ఆపరేట్ చేయడం రాదని సుస్మిత ఏం మాట్లాడిందో కూడా తనకు తెలియన్నారు. మొన్నటి వరకు చిన్న ఫోన్ తన వద్ద ఉండేదని ఈ మధ్యే కొత్తగా వచ్చిన యాపిల్ ఫోన్ కొనుకున్నట్టు చెప్పారు. ఎవర్నో అడిగితే ఆ వీడియో ఎలా చూడాలో కూడా చెప్పారని అది చూస్తున్న టైంలోనే మీడియా రావడంతో మాట్లాడుతున్నానని వెల్లడించారు. అసలు సుస్మిత ఏ పార్టీలో కూడా సభ్యత్వం తీసుకోలేదని, ఏపార్టీకి సంబంధం లేని వ్యక్తి మాట్లాడిన మాటలు పెద్దగా పట్టించుకోవద్దని అన్నారు. కొండా సురేఖ ఎక్కడికి వెళ్లలేదని హైదరాబాద్‌లోనే ఉన్నారని చెప్పుకొచ్చారు. "నవజ్యోతి పట్నాయక్ సమావేశానికి మంత్రి సురేఖ హాజరవుతారు అని తెలిపారు.

సురేఖ గెలిచిన తర్వాత మొదటిసారిగా రాత్రి కొండ సురేఖ చాంబర్‌కు వెళ్లి వాస్తు చూసి వచ్చాను. నాకు ఏదైనా పని ఉంటే నేరుగా మంత్రి ఇళ్లకే వెళ్తా తప్ప సచివాలయానికి వెళ్ళను. నా బిడ్డ సుస్మిత పార్టీలకు ఎలాంటి పదవులు లేవు,నా మనవరాలు లండన్‌లో చదువుతుంది మనవడు లండన్‌వెళ్తాడు. నాఅల్లుడు లండన్‌లో వ్యాపారం చేస్తున్నాడు, నా బిడ్డకు మాట్లాడే స్వేచ్ఛఉంది. తాను ఏం మాట్లాడిందో నాకు తెలియదు. నిన్న రాత్రి సుమంత్ ఎపిసోడ్ కోసం నాకు తెలియదు. నాకు ఫోన్ కూడా సరిగ్గా వాడటంరాదు. నాకు వరంగల్ మీడియా మిత్రులపై అమితమైన ప్రేమఉంది,నాకు ఎల్లవేళలా అండగా ఉన్నారు. నాపై గతంలో చాలా కుట్రలు జరిగాయి. అందుకే కొండా సురేఖ వాహనం నేను ఈరోజు ఎక్క లేదు. మేము వేరువేరుగానే పర్యటిస్తాం. నన్ను టార్గెట్ చేస్తే ఎదుటివారికే నష్టం. ఇప్పటికే నేను చాలాసార్లు దెబ్బతిని ఈ స్థాయిలో ఉన్నాము" అని కొండ మురళీ అన్నారు

# దారి కనిపించకుండా పిచ్చి మొక్కలతో నిండిన కొండగట్టు అంజన్న మెట్ల దారి

## భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలిగిన పట్టించుకోని ఆలయ అధికారులు..!

చొప్పదండి: భక్తుల ఆరాధ్య దైవం శ్రీ రాముని ఆంజనేయస్వామి ఆనవాల్లు కలిగి ప్రతి నిత్యం భక్తులతో పోటెత్తుతున్న కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ అధికారుల నిర్లక్ష్యం కల్లకు కొట్టినట్లు కనబడుతోంది. రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చుట్టూ అడవి కొండలతో దట్టమైన చెట్లు పొదలతో ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల మండలం ముత్యం పేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భక్తుల కొంగు బంగారం కొండగట్టు ఆంజనేయస్వామి పుణ్య క్షేత్రం దర్శించడానికి తెలంగాణ రాష్ట్రం నుండి కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి భక్తులు దైవదర్శనం కోసం ఆలయానికి తరలివస్తుంటారు.పురాతన సనాతన ధర్మం ఆనవాల్లు కలిగిన ఈ పుణ్యక్షేత్రం దర్శించుకోవడానికి వాహనాల రాకపోకలకు దొంగల మర్రి నుండి జే ఎన్ టి యు మీదుగా ప్రధాన దారి ఉన్నప్పటికీ భక్తుల విశ్వాసం, నమ్మకం భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి కరీంనగర్ జిల్లా జగిత్యాల జిల్లా ప్రధాన రహదారిలోని కొండగట్టు స్టేజీపై వాహనాల ద్వారా వచ్చిన భక్తులు కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకోవడం కొరకు మెట్లదారిన కాలి నడకన నడిచి వెల్లాలనే కోరికతో వేలాది మంది భక్తులు మెట్లదారి నుండి నడిచి గుట్ట పైకి వెళుతుంటారు. మెట్లదారి ప్రధాన ద్వారం నుండి పైకి ఎక్కడానికి గతంలో కొందరు ధాతలు భక్తులు,ఆలయ అధికారులు మెట్లను నిర్మించినప్పటికి మెట్లదారి వెంట నడవాడికి చుట్టూ పెరిగిన పిచ్చి చెట్లు,పగిలిన మెట్లతో ఇబ్బందిగా తయారు కావడమే కాకుండా విష పాములు, జంతువులు వస్తాయనే భయంతో చాలామంది భక్తులు నడవలేక పోతున్నారు. మెట్లదారి నుండి చివరి వరకు వెల్లినప్పటికి చివరగా దారి వెంట మలమూత్రాలతో దుర్వాసన వెదజల్లుతూ ఉండటం చూస్తుంటే ఆలయ అధికారుల నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుంది అని పలువురు భక్తులు అంటున్నారు. కేవలం హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా మాత్రమే కొంత వరకు మరమ్మతులు చేపట్టి తర్వాత వదిలేస్తున్నారు.ఈ పరి స్థితితో మెట్లదారి నుండి నడిచి గుట్ట పైకి వెల్లడానికి భక్తులు భయ పడుతున్నారు.. కాబట్టి ఇప్పటికైనా ఆలయ అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, సంబంధిత ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని శాశ్వత మరమ్మతులు చేపట్టి దేవాలయ ప్రతిష్టను కాపాడి భక్తుల విశ్వాసం కోల్పోకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.



# క్లారిటీ కోసమే సురేఖ ఇంటికి వెళ్లాము

హైదరాబాద్, అక్టోబరు 16: తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారుతోంది కొండా సురేఖ ఓఎస్డీ సమంత్ ఎపిసోడ్. ఆయన్ని అరెస్టు చేయడానికి వచ్చారని కొండా సురేఖ కుమార్తె సుస్మిత పోలీసులతో వాగ్వాదనికి దిగడం, తర్వాత రచ్చ జరగడం తెలిసిందే. ఇదంతా టార్గెటెడ్‌గా చేస్తున్నారని కొండా ఫ్యామిలీ ఆరోపించడంతో పోలీసులు రియాక్ట్‌అయ్యారు. అసలుఆ టైంలో అక్కడకి ఎందుకు వెళ్లారో వివరించారు. కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌పై అనేక ఆరోపణలు ఉన్నాయని హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు. ఆయన్ని ప్రభుత్వం అందుకే తప్పించదని పేర్కొన్నారు. వాటిపై క్లారిటీ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు వివరించారు. మూడు నాలుగు రోజుల నుంచి సుమంత్‌ను కలిసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అయినా టచ్‌లోకి రాకపోవడంతో రంగంలోకి దిగాల్సి వచ్చిందన్నారు. ఆయన కొండాసురేఖ ఇంట్లో ఉన్నారనే సమాచారం తెలుసుకున్న తర్వాతే అక్కడకు వెళ్లినట్టు వెల్లడించారు. ఇంత వరకు సుమంత్‌పై ఒక్క కేసు కూడానమోదు కాలేదని, కానీ ఆరోపణలు చాలానే ఉన్నాయని అన్నారు. అందుకే వాటిపై స్పష్టత తీసుకునేందుకు పర్శనల్‌గా మాట్లేందుకు వెళ్లామన్నారు. రాత్రి మంత్రి కొండా సురేఖ ఇంటికి పోలీసులు సివిల్ డ్రెస్‌లో వెళ్లారు. ఓఎస్డీ సుమంత్ గురించి ఆరా తీశారు. ఆయన్ని తీసుకెళ్లాలని చెప్పారు. ఎందుకు తీసుకెళ్లాలని ఆయన చేసిన తప్పేంటని, కేసు వివరాలు చెప్పాలని కొండా సురేఖ కుమార్తె సుస్మిత వారికి ఎదురు ప్రశ్నించారు. అసలు ఏం జరిగిందో తెలుసుకోకుండా సుమంత్‌ను ఎలా పంపిస్తామని నిలదీశారు. ఉన్నతాధికారులతో మాట్లాడించాలని సూచించారు. దీంతో మంత్రి ఇంటి వద్ద హైడ్రామా నడిచింది. దీని గురించి తెలుసుకున్న వెళ్లిన మీడియాతో మాట్లాడిన సుస్మిత ప్రభుత్వ పెద్దలపై తీవ్ర ఆరోపణలు చేశారు. కొండా ఫ్యామిలీని టార్గెట్ చేశారని కావాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. తన తల్లిని మంత్రి పదవి నుంచి తప్పించి వేధించాలని చూస్తున్నారని విమర్శించారు.ఇందులో ముఖ్యమంత్రి కూడా భాగమై ఉన్నారని,తన తండ్రిని అరెస్టు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫిర్యాదుతోనే పోలీసులు జోక్యం చేసుకున్నారనే విషయంపై కూడా సుస్మిత స్పందించారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డితో మాట్లాడితే అసలు తాను ఎలాంటి ఫిర్యాదు చేయలేదని చెప్పారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు పొంగులేటి సహా ఒకరిద్దరు మంత్రులు తమను టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. రెడ్లుఒక్కటై బీసీలను తొక్కేస్తున్నారని మండిపడ్డారు. కావాలనే తమను టార్గెట్ చేస్తూ క్రమంగా సెక్యూరిటీ తొలగిస్తున్నారని అన్నారు. ఇప్పుడు ఈవివాదం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతోంది. తరచూ మంత్రుల మధ్య వివాదాలు, ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతోంది.ఇప్పుడు ఈ ఇష్యూపై పార్టీ,ముఖ్యమంత్రి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అన్న ఆసక్తి నెలకొంది.

# వెండితెర వెలుగులే బెటర్

**(జనవిజయం విశ్లేషణ)**

సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టడం మన దేశంలో కొత్త కాదు. ఎన్టీఆర్, ఎంజీఆర్, జయలలిత వంటి దిగ్గజాలు వెండితెరపై తమ ఇమేజ్‌ను రాజకీయ విజయాలుగా మలచుకున్నారు. అయితే, ఈ గ్లామరస్ ప్రయాణంలో విజయ శిఖరాలను చేరుకున్న వారు కొందరైతే, క్షేత్రస్థాయి రాజకీయాల కష్టాలు, ఆర్థికపరమైన ఇబ్బందులతో నిరాశకు గురైనవారు ఎంతో మంది ఉన్నారు. రాజకీయాల వల్లనష్టం తప్ప లాభం లేదని భావించేవారు ఈ మధ్య పెరుగుతున్నారు. తాజాగా కేరళకు చెందిన బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి సురేశ్ గోపీ ., బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు ఈ వాస్తవాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాయి.కేరళ నుంచి బీజేపీ తరపున గెలిచి కేంద్ర మంత్రివర్గంలో స్థానం పొందిన సురేశ్ గోపీ, రాజకీయాల్లో లాభం కంటే నష్టమే ఎక్కువని బహిరంగంగా ప్రకటించడం సంచలనం సృష్టించింది. సినిమాలు చేసుకుంటే మంచి ఆదాయం ఉండేదని, కానీ రాజకీయాల్లోకి వచ్చాక ఆదాయం తగ్గిపోయిందని, అవసరాలు తీరడం లేదని ఆయన వాపోయారు. మంత్రి పదవిని వదిలేసి మళ్లీ సినిమాల్లోకి వెళ్లాలని యోచిస్తున్నట్లు చెప్పడం, రాజకీయ జీవితంపై ఆయనకున్న అసంతృప్తిని తెలియజేస్తుంది.దీనికి కొనసాగింపుగా, హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నుంచి లోక్‌సభకు ఎన్నికైన కంగనా రనౌత్‌కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సినీ రంగాన్ని, రాజకీయ రంగాన్ని పోల్చుతూ.. రాజకీయం చాలా కష్టమని, పైగా ఇందులో ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువని నిట్టూర్చారు.

ఒక నిజాయితీపరుడైన ఎంపీకి వచ్చే జీతం తమ నియోజకవర్గాల్లో పర్యటనలు, పీఏల జీతాలు, ఇతర అవసరాలకు సరిపోవడం లేదని, లక్షల్లో ఖర్చవుతోందని ఆమె వివరించారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే నిజాయితీగా ప్రజా సేవ చేసేందుకు ఎవరూ ముందుకు రారని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ స్థాయి సమస్యలను కూడా తమ వద్దకు ప్రజలు తీసుకొస్తున్నారని, వాటిని సొంత డబ్బుతో పరిష్కరించమని అడుగుతున్నారని ఆమె అసహనం వ్యక్తం చేశారు. సినిమా రంగంలో నటులు భారీ పారితోషికాలు అందుకుంటారు. వారికి ఉండే ప్రజాదరణ, స్టార్‌డమ్ తక్కువ కాలంలోనే కోట్లలో ఆదాయాన్ని ఆర్జించి పెడుతుంది. అదే సమయంలో, రాజకీయాలు ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పనిచేసే ప్రజాప్రతినిధులకు ఆదాయం కంటే ఖర్చులే అధికం. సినిమా స్టార్‌గా ఒక్క సినిమాకు కోట్లు తీసుకునేవారు, రాజకీయాల్లోకి వచ్చాక జీతం, అలవెన్సులు మాత్రమే ప్రధాన ఆదాయ వనరుగా ఉంటాయి. ఇది వారి మునుపటి ఆదాయంతో పోలిస్తే చాలా తక్కువ. ప్రజాప్రతినిధి అయిన తర్వాత నియోజకవర్గంలో పర్యటనలు, కార్యకర్తలను, ప్రజలను కలుసుకోవడం, వారి సమస్యలను పరిష్కరించడానికి అయ్యే ఖర్చులు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉంటాయి. నటులకు తెరపై ఉండే గ్లామర్, రాజకీయాల్లో కనిపించదు. ఇక్కడ నిజమైన ప్రజాసేవ, క్షేత్రస్థాయి కష్టాలు, రాజకీయ ఒత్తిళ్లు ఉంటాయి. సినిమాలు, రాజకీయాలు రెండూ సమయాన్ని, శక్తిని డిమాండ్ చేస్తాయి. సినిమా పారితోషికం కోసం కొంత సమయం కేటాయించి, రాజకీయాలకు పూర్తి న్యాయం చేయలేకపోవడం, లేదా పూర్తిగా సినిమాలను వదులుకోలేకపోవడం వంటి సందిగ్ధత కూడా వారిలో ఆందోళన కలిగిస్తుంది.సురేశ్ గోపీ, కంగనా రనౌత్ వంటి ప్రముఖ నటుల వ్యాఖ్యలు? వెండితెర వెలుగులు, రాజకీయాల క్లిష్టత మధ్య ఉన్న ఆర్థిక, వాస్తవ వ్యత్యాసాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. గోపి కేరళ నుండి కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు, బిజెపి అనుభవజ్ఞుడైన సి సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రివర్గంలో తన స్థానంలో నియమించాలని సిఫార్సు చేశారు. మాస్టర్ రాజకీయ సహకారాలను ఆయన హైలైట్ చేస్తూ "నన్ను తొలగించిన తర్వాత సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రిగా చేయాలని నేను నిజాయితీగా చెబుతున్నాను. ఇది కేరళ రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయంగా మారుతుందని నేను నమ్ముతున్నాను" అని అన్నారు. 1994లో సిపిఐ(ఎం) కార్యకర్తలు చేసిన దాడిలో రెండు కాళ్లను కోల్పోయిన రాజకీయ హింస నుండి బయటపడిన మాస్టర్, ఉత్తర కన్నూర్ రాజకీయాల్లో మంచి పేరు సంపాదించారు.మలయాళ సినిమా రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటులలో ఒకరైన సురేష్ గోపి 2016 అక్టోబర్‌లో బిజెపిలో చేరారు. 2024లో త్రిసూర్ నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుండి, గోపి తన సినీ కెరీర్‌ను చాలావరకు నిలిపివేశారు, కానీ తన రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే నటనకు తిరిగి రావాలని కోరుకుంటున్నట్లు అనేకసార్లు వ్యక్తం చేశారుప్రజా జీవితంలో నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేయాలంటే, ఆదాయం కంటే ఖర్చులే అధికంగా ఉండే ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో, తగినంత జీతం, అలవెన్సులు లేకపోవడం వల్ల నిస్వార్థ ప్రజాసేవకు అడ్డుగోడగా మారుతుందని ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. సినిమా రంగం నుంచి వచ్చిన సెలబ్రిటీలకు ఇప్పుడిప్పుడే రాజకీయాల్లోని ఈ ఖర్చుల తత్వం బోధపడుతున్నట్టు కనిపిస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత ఆవేదన మాత్రమే కాదు, భారత రాజకీయాల్లో నిజాయితీగా పనిచేయాలనుకునే ప్రతి ప్రజాప్రతినిధి ఎదుర్కొనే సవాలుకు అద్దం పడుతోంది.

# భారత్‌పై పనిచేయని టారిఫ్

న్యూఢిల్లీ, అక్టోబరు 15:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ మీద 50 శాతం టారిఫ్ అమలు చేస్తున్నారు. అయితే ఆయన విధించిన టారిఫ్‌లు భారతదేశ జీడీపీ వృద్ధిపై ఎలాంటి ప్రభావం చూపడం లేదు. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ స్థూల దేశీయ ఉత్పత్తి (ఉఆఖ) వృద్ధి రేటు అంచనాను 6.6 శాతానికి పెంచింది. ఇంతకుముందు ఇది 6.4 శాతం ఉంటుందని అంచనా వేశారు. మొదటి త్రైమాసికంలో బలమైన ఆర్థిక వృద్ధితో ఈ అంచనా పెరిగింది, దాంతో అమెరికా విధిస్తున్న టారిఫ్‌లను ఎదుర్కొని భారత్ మరింత ముందుకు వెళ్తుందని స్పష్టమైంది.అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ తన తాజా ప్రపంచ ఆర్థిక నివేదికలో 2026-27 సంవత్సరానికి వృద్ధి రేటు అంచనాను 0.2 శాతం తగ్గించి 6.2 శాతానికి పరిమితం చేసింది. 'జూలై ప్రపంచ ఆర్థిక నవీకరణ నివేదికతో పోలిస్తే, 2025 వృద్ధి రేటు అంచనా పెరిగింది' అని తన నివేదికలో ఐఎంఎఫ్ పేర్కొంది.నివేదిక ప్రకారం 'మొదటి త్రైమాసికంలో బలమైన వృద్ధి చూపింది. ఆగస్టు నుంచి భారతదేశం నుంచి దిగుమతులపై అమెరికా సుంకాలు పెంచింది. మొదట 25 శాతం టారిఫ్ విధించారు ట్రంప్. ఆపై రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు ఆపలేదన్న కారణంగా మరో 25 శాతం టారిఫ్ విధించారు. దీనితో పాటు 2026 ఆర్థిక వృద్ధి రేటు కాస్త తగ్గుతుందని' అంచనా వేసింది.ఏప్రిల్-జూన్ మధ్య భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు 7.8 శాతంగా ఉంది. ఇది ఐదు త్రైమాసికాల్లో అత్యధికం. ఈ నెల ప్రారంభంలో ప్రపంచ బ్యాంకు సైతం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ ఉఆఖ వృద్ధి రేటును 6.3 శాతం నుంచి 6.5 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది. భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని కూడా పేర్కొంది. జూలైలో భారతదేశ ఆర్థిక వృద్ధి అంచనాను సవరించింది. 2025, 2026 రెండింటికీ 6.4 శాతానికి పెంచింది. అదే సమయంలో ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక విధానంలో ఆర్థిక వృద్ధి రేటు 2025కి 6.2 శాతం, 2026కి 6.3 శాతం ఉంటుందని అంచనా వేసింది. ద్రవ్య నిధి సంస్థ ప్రపంచ వృద్ధి రేటు 2024లో 3.3 శాతం నుండి 2025లో 3.2 శాతానికి తగ్గుతుందని.. 2026లో 3.1 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. జూలై ప్రపంచ ఆర్థిక దృక్పథ నివేదికలో వ్యక్తం చేసిన అంచనా కంటే ఎక్కువ.మొత్తంమీద అక్టోబర్ 2024 ప్రపంచ ఆర్థిక దృక్పథంలో విధాన మార్పులకు ముందు చేసిన అంచనా కంటే ఇది 0.2 శాతం తక్కువ. ద్రవ్య నిధి సంస్థ అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల వృద్ధి రేటు 2024లో 4.3 శాతం ఉండగా, 2025లో 4.2 శాతానికి, 2026లో నాలుగు శాతానికి దిగొస్తుంది అంచనా వేసింది.

**భారత్ సాయం అవసరం**

ప్రపంచంలోనే అరుదైన ఖనిజాల విషయంలో చైనా పోకడను అమెరికా తప్పుబట్టింది. చైనాలో దొరికే ఈ అరుదైన ఖనిజాలపై అక్కడి ప్రభుత్వం కట్టడిచేస్తోందని, తద్వారా ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఈ ధోరణిని అమెరికా సహించబోదని ఆ దేశ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్పష్టం చేశారు. ఈ విషయంలో చైనాను ఎదుర్కోవాలంటే తమకు భారత్ సాహాయం కావాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు దిగుమతుల వ్యవహారంలో భారత్ పై అమెరికా భారీగా పన్నులు విధించిన విషయం తెలిసిందే. అయితే, చైనా విషయంలో మాత్రం భారత్ తమకు సాహాయం చేయాలని అమెరికా కోరడం గమనార్హం.అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఇటీవల ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ప్రపంచంలో మరెక్కడా లభించని అరుదైన ఖనిజాల ఎగుమతిపై చైనా ఇటీవల నియంత్రణ విధించిందని చెప్పారు. విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే చైనా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే షరతు విధించిందన్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనని బీజింగ్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ఇది చైనాకు, ప్రపంచ దేశాలకు మధ్య నెలకొన్న పోటీ అని ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆయన మండిపడ్డారు. బీజింగ్ దూకుడును అమెరికా అడ్డుకుంటుందన్నారు. ఇందుకోసం భారత్, ఐరోపా దేశాల మద్దతు కావాలని వెల్లడించారు. అమెరికా ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే.. చైనా ఆర్థిక యుద్ధం చేస్తోందని స్కాట్ బెసెంట్ దుయ్యబట్టారు.

# ఓబి కంపెనీలలో కీచక మేనేజర్లు...

## నిత్యం సిబ్బందికి వేధింపులు - లక్షల్లో జీతాలు.. రాసలీలలా వ్యవహారం... - ఆయనకు చేదోడు వాదోడుగా బొలెరో డ్రైవర్...


భద్రాద్రి కొత్తగూడెం: మణుగూరు ఓబి కంపెనీలలో పనిచేసే మహిళా ఉద్యోగులకు రక్షణ కరువైంది. కామం తలకెక్కిన కీచక మేనేజర్లు మహిళలను లైంగికంగా వేధించటంతో పాటు హీనంగా చూస్తున్నారు. అసభ్యంగా, తప్పుగా మాట్లాడుతూ మహిళా ఉద్యోగులను వేధిస్తున్నారు. మహిళా సిబ్బందిని చూస్తే చాలు వారిలో పైశాచికత్వం తన్నుకొస్తుంది. పేరు కు సీనియర్ మేనేజర్ అయినప్పటికీ పెత్తనం అంతా బొలెరో డ్రైవర్ దే.. అతనికి ఒళ్లంతా వంకర బుద్ధే. మహిళా సిబ్బంది అంటే మచ్చుకైనా మర్యాద ఉండదు.అతడి వెకిలి చేష్టలు రోజురోజుకు శ్రుతిమించాయి. ఈ అంశం ఇప్పుడు ఏరియాలో చర్చనీయాంశంగా మారింది. కంపెనీలో పనిచేసే మహిళా సిబ్బంది పట్ల సీనియర్ మేనేజర్ తో కలసి చోటా మేనేజర్ చాలా అనుచితంగా ప్రవర్తిస్తున్నట్టు చర్చ సాగుతుంది . ఎవరైనా ఆయన మాట వినకపోతే వెంటనే ఫోన్ చేస్తాడు. ఏమే.. ఎక్కడున్నావ్ అంటూ ఏక వచనంతో సంభోదించడమే కాక రాయలేని విధంగా పచ్చి బూతులు మాట్లాడతాడు. పాపం ఆ మహిళా సిబ్బంది నిరు పేద. కుటుంబాన్ని పోషించుకోవాలంటే ఈ ఉద్యోగం తప్పనిసరి. అందుకని తప్పని పరిస్థితుల్లో సర్దుకుపోతున్నారు. ఆ ఉద్యోగి మాటలను భరిస్తూ వస్తున్నారు. నిత్యం వేధింపులను ఇక తట్టుకోలేక, ఈ అంశాలను అదే కంపెనీలో పనిచేసే కార్మికుల ఎదుట తెలిపింది. అతను ఇక్కడ ఉంటే నేను ఉద్యోగం చేయలేను అంటూ వాపోయింది. అయినప్పటికీ ఆ కీచక ఉద్యోగిలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదు. దీంతో ఆమె ఎవరికీ చెప్పుకోలేక, ఆ చోటమేనేజర్ వేధింపులు తట్టుకోలేక మనోవేదనకు గురవుతుంది.

# ఆరెస్సెస్ చుట్టూ కర్ణాటక రాజకీయాలు

(రాజకీయ విభాగం,జనవిజయం)

ఒకవైపు ప్రియాంక్ ఖర్గే.. ఇంకోవైపు యతీంద్ర సిద్ధరామయ్య.. ఇద్దరు కాంగ్రెస్ యువ నేతలు ఆల్ ఆఫ్ సడెన్ గా ఆరెస్సెస్ పై విరుచుకుపడడం కర్ణాటక రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. ఒకరు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొడుకు. ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వంలో మంత్రి. మరొకరు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కొడుకు. ఎమ్మెల్సీగా ఉన్నారు. ఒకరు ఆరెస్సెస్ ను బ్యాన్ చేయాలి.. పబ్లిక్ ఈవెంట్లకు ఎలాంటి పర్మిషన్లు ఇవ్వొద్దంటే.. మరొకరు.. ఆరెస్సెస్, తాలిబాన్ మైండ్ సెట్ ఒకటే అని, హిందూయిజాన్నే మొత్తం తీసుకురావాలనుకుంటోందన్నారు. దీంతో ఒక్కసారిగా అలజడి పెరిగింది. ఉన్నట్లుండి ఈ ఇద్దరూ ఆరెస్సెస్ ను టార్గెట్ చేసుకోవడం వెనుక ఏం జరుగుతోందన్నది కీ ఫ్యాక్టర్ గా మారింది. అసలు కర్ణాటకలో ఆరెస్సెస్ ఉండొద్దు.. ఆ పదమే వినిపించొద్దు.. యూత్ మైండ్ సెట్ పాడు చేస్తున్నారు.. రాజ్యాంగ వ్యతిరేక పనులు చేస్తున్నారంటూ ప్రియాంక్ ఖర్గే కౌంటర్ ఇచ్చారు. సంఘ్ పై విమర్శల వరకు అయితే వివాదం ఉండేది కాదు. ప్రభుత్వ స్థలాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే సీఎం సిద్ధరామయ్యకు లేఖ రాసిన తర్వాత కర్ణాటకలో రాజకీయ వివాదం చెలరేగింది. కర్ణాటక కాంగ్రెస్ లో సంఘ్ వ్యతిరేక రాగాలు. లేఖలో ఏముందంటే.. ప్రభుత్వ పాఠశాలలు, ఆట స్థలాలు దేవాలయాలలో సంఘ్ శాఖలు, సమావేశాలను నిర్వహించడం ద్వారా పిల్లలు, యువతలో విభజన ఆలోచనలను ఆర్ఎస్ఎస్ వ్యాపింపజేస్తోందని ఆరోపించారు. అలాంటి కార్యక్రమాలు రాజ్యాంగ విరుద్ధమని, జాతీయ ఐక్యతా స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. వాటిని పూర్తిగా బ్యాన్ చేయాలని స్వరం పెంచుతున్నారు. పోలీసుల అనుమతి లేకుండా జరిగే సంఘ్ శాఖల్లో దండ ఉపయోగిస్తారని, కర్రసాములు ఉంటాయని, పిల్లలు, యువతపై చెడు ప్రభావాన్ని చూపుతాయన్నారు ప్రియాంక్ ఖర్గే. అందుకే ప్రభుత్వ గ్రౌండ్లలో, బైఠక్ అనో, సాంఘిక్ అనో ఏ సమావేశం పెట్టినా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలన్నారు. ఆ దిశగానే కర్ణాటకలో కథ ముందుకెళ్లింది. సర్కార్ కూడా సంఘ్ కార్యకలాపాలపై అడుగు ముందుకేస్తోంది. కర్ణాటక కాంగ్రెస్ నేతల్లో సంఘ్ వ్యతిరేక స్వరాలు. ప్రియాంక్ ఖర్గే అక్కడితో ఆగలేదు. ఆర్ఎస్ఎస్ ప్రతిపాదించిన ఫండమెంటలిస్టిక్ భావజాలం కారణంగా భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై షూ విసిరే వాతావరణం ఏర్పడిందన్నారు. రాజ్యాంగం ఆదర్శాలను ? ఐక్యత, సమానత్వం సమగ్రతను?నిలబెట్టే లక్ష్యంతో పని చేసుకువెళ్లామని, అలాంటి ప్రయత్నాలను నిరోధించే లక్ష్యంతో పని చేసే వ్యక్తులను సంస్థలను అడ్డుకోవాలన్న స్వరాలు కర్ణాటక కాంగ్రెస్ లో పెరుగుతున్నాయి. అయితే కర్ణాటకలో ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలను ప్రైవేట్‌గా నిర్వహించుకోవచ్చని, ప్రభుత్వ సంబంధిత స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో మాత్రం అనుమతించొద్దంటున్నారు. సంఘ్ ను తాలిబాన్లతో పోల్చిన యతీంద్ర. అటు మల్లికార్జున ఖర్గే కుమారుడు అలా లేఖ రాయగానే.. ఇలా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు యతీంద్ర సిద్ధరామయ్య రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను తాలిబన్లతో పోల్చడం పెను దుమారానికి కారణమైంది. తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకి భారత పర్యటన సందర్భంగా యతీంద్ర ఈ కామెంట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. మరో కాంగ్రెస్ నాయకుడు బికె హరిప్రసాద్ కూడా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించా లని డిమాండ్ చేశారు. సో కర్ణాటక కాంగ్రెస్ లో ఇప్పుడు ఆరెస్సెస్ వ్యతిరేక స్లోగన్స్ పెరుగుతున్నాయి. కోరస్ పెరుగుతోంది. ఉన్నట్లుండి ఎందుకిలా? సంఘ్ గురించి ఏం తెలుసు అని బీజేపీ కౌంటర్. సంఘ్ పై కాంగ్రెస్ నేతలు ఇంతలా ఫైర్ అవుతుంటే.. బీజేపీ ఊరుకుం టుందా.. గట్టిగానే కౌంటర్లు ఇస్తోంది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం, ఆసంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలు తెలియని వారు మాత్రమే ఇలాంటి కామెంట్లు చేస్తారని కర్ణాటక బిజెపి అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర కౌంటర్ ఇచ్చారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రియాంక్ ఖర్గే రాసిన లేఖ ఆయన మూర్ఖత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. కాంగ్రెస్ రెండు మూడు సార్లు ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిందని, కానీ తర్వాత ఆ నిషేధాలను ఉపసంహరించుకుందని విజయేంద్ర అన్నారు. మరి తప్పు లేకపోతే బ్యాన్ ఎందుకు ఎత్తేస్తారని క్వశ్చన్ చేశారు. ఆరెస్సెస్ వ్యతిరేక కామెంట్లు అన్నీ పదవులు కాపాడుకునేందుకు, గాంధీ కుటుంబాన్ని సంతృప్తి పరచడమే లక్ష్యంగా ఉన్నాయంటోంది బీజేపీ. సంఘ్ సేవను ఖర్గే అభినందించారన్న కర్ణాటక బీజేపీ. ఈ డైలాగ్ వార్ సందర్భంగా కర్ణాటక బిజెపి మల్లికార్జున ఖర్గేకు సంబంధించి ఓ ఫోటో షేర్ చేసింది. ఈ ఫోటో 2002 నాటిది. ఇందులో మల్లికార్జున ఖర్గే ఉన్నారు. బెంగళూరులోని నాగవారాలో జరిగిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమానికి మల్లికార్జున్ ఖర్గే హాజరైన ఈ పాత ఫోటోను షేర్ చేసింది బీజేపీ. 2002లో కర్ణాటక హోం మంత్రిగా ఉన్నప్పుడు వెళ్లిన సీన్ ను ఎగ్జాంపుల్ గా చూపింది. మీనాన్న స్వయంగా క్యాంప్ ను సందర్శించి, సామాజిక సేవా కార్యకలాపాలను అభినందించి, పూర్తి సహకారాన్ని అందిస్తే.. ఇవాళ మీరు కాంగ్రెస్ హైకమాండ్‌ను ఆకర్షించేందుకు షో చేస్తున్నారా అని ప్రియాంక్ ఖర్గేను ఉద్దేశించి కామెంట్ పెట్టింది. ప్రజలను హెచ్చరించడానికే తన తండ్రి వెళ్లాడన్న ప్రియాంక్. అయితే ఈ పోస్ట్ పై ప్రియాంక్ ఖర్గే రియాక్ట్ అయ్యారు. బిజెపి వాదన తప్పుడు ప్రచారం అని కొట్టిపారేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా ప్రజలను హెచ్చరించడానికే తన తండ్రి అప్పటి పోలీస్ కమిషనర్ సాంగ్లియానాతో కలిసి ఆరెస్సెస్ క్యాంప్ సైట్ దగ్గరికి వెళ్లారని పోస్ట్ పెట్టారు. దేశ చట్టానికి కట్టుబడి ఉండాలి లేదా పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి అని మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారన్న మాటల్ని గుర్తు చేశారు. సో మొత్తంగా కర్ణాటకలో ఇప్పుడు ఆరెస్సెస్ కేంద్రంగా సరికొత్త పొలిటికల్ గేమ్ సడెన్ గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. అటు ఖర్గే కుమారుడు, ఇటు సిద్ధరామయ్య కుమారులిద్దరూ సంఘ్ కు వ్యతిరేకంగా ఒకేసారి రాగం ఎత్తుకోవడంతో తెరవెనుక ఏం జరిగి ఉంటుందా అన్న చర్చ జరుగుతోంది...

# బంగారం ధరలకు కళ్లెమెప్పుడు..?



(బిజినెస్ డెస్క్, జనవిజయం)

దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు.బంగారం ధర ప్రతిరోజు భారీగా పెరుగుతోంది. అడ్డు అదుపు లేకుండా పసిడి ధరలు పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో పరిస్థితులే కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఓవైపు భారీగా పెరిగిన ధరల నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసేందుకు జనాలు షాపులకు రావడం లేదు. మరోవైపు తయారీదారులకు కూడా భారీగా పెరిగిన పసిడి ధరలతో ఆభరణాలు తయారు చేయాలంటే కూడా 24 క్యారెట్ల గోల్డ్ బిస్కెట్లను కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు మార్కెట్లో ఆశించినంత సేల్స్ లేకపోవడంతో పసిడి వ్యాపారులు సైతం పెద్ద ఎత్తున నష్టపోతున్నారని చెప్పవచ్చు. పెరుగుతున్న ధరల వల్ల అటు కస్టమర్లు, అలాగే మరోవైపు బంగారు ఆభరణాల తయారీదారులు సైతం నష్టపోతున్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో పాటు, ముడి బంగారం ధర భారీగా పెరిగిపోవడం వల్ల అటు తయారీ దారులకు కూడా పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే అటు దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యం పెద్ద ఎత్తున దెబ్బతిన్నది అని చెప్పవచ్చు. ఫలితంగా ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లో తమ పెట్టుబడులను బంగారం వైపు తరలించడం ప్రారంభించారు. సాధారణంగా బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి సాధనంగా చెబుతుంటారు.అంతర్జాతీయ మార్కెట్లలో ఎప్పుడూ ఒడిదుడుకులు ఏర్పడినప్పటికీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు తరలిస్తుంటారు. దీంతో పసిడి ఆభరణాల డిమాండ్ తో సంబంధం లేకుండా అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధర పెరగడం ప్రారంభించింది. చైనా సెంట్రల్ బ్యాంకు సైతం పెద్ద ఎత్తున ముడి బంగారం కొనుగోలు చేసిన నేపథ్యంలో బంగారం డిమాండ్ భారీగా పెరిగిపోయి ధరలు కూడా ఒక్కసారిగా ఆకాశాన్ని తాకడం ప్రారంభించాయి. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా బంగారం ధర ఒక ఔన్స్ 3000 డాలర్ల నుంచి 4000 డాలర్లకు ఈ ఏడా?ది పెరగింది. ఫలితంగా బంగారం ధర దేశీయ మార్కెట్లలో ఏకంగా 24 క్యారెట్ల 10 గ్రాములకు గానూ 1.30 లక్షల రూపాయలకు తాకింది. డాలర్ విలువ పుంజుకోవడం ద్వారా బంగారం విలువ కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా డాలర్ విలువ పెరగడానికి ట్రంప్ సర్కార్ చర్యలు తీసుకున్నట్లయితే బంగారం ధర కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు పెంచినట్లయితే, అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల యీల్డ్స్ రాబడి పెరుగుతుంది అప్పుడు ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు నుంచి తరలించి అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల వైపు పెడతారు. ఫలితంగా బంగారం ధర తగ్గే అవకాశం ఉంటుంది.రాజకీయ అస్థిరత, వాణిజ్య వివాదాలు, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపుతారు. ఈ స్థాయిలో పెరుగుతున్న గోల్డ్ త్వరలోనే పతనం కానుందని అంటున్నారు,ఈ సంవత్సరం బంగారం ధరలు భారీగా పెరిగాయి. వార్షిక ప్రాతిపదికన బంగారం ధర దాదాపు 61 శాతం పెరిగింది, ఇది షేర్లు, బాండ్లు, ఇతర పెట్టుబడి సాధనాలతో పోలిస్తే పెట్టుబడిదారులకు అత్యధిక రాబడిని అందించే ఎంపికగా నిరూపితమైంది. అయితే, రాబోయే రోజుల్లో ఈ పెరుగుదల కొనసాగుతుందా లేదా బంగారం ధరలు తగ్గుతాయా అనే ప్రశ్న ఇప్పుడు మార్కెట్లో తలెత్తుతోంది. బ్యాంక్ ప్రకారం, వచ్చే ఏడాది బంగారం ధరలు భారీగా పడిపోయే అవకాశం ఉంది. ఈ సంవత్సరం బంగారం రికార్డు స్థాయికి చేరుకోవడానికి ప్రధాన కారణాలు భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత, ఆర్థిక అనిశ్చితి, డాలర్ బలహీనత, యూఎస్ వడ్డీ రేట్లలో మార్పులుగా భావిస్తున్నారు. స్పాట్ గోల్డ్ ఇప్పటివరకు అత్యధికంగా ఔన్సుకు $4,225.69కి చేరుకుంది,

ఆ తర్వాత 0.4 శాతం పెరిగి $4,224.79కి చేరుకుంది.ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి లేదా సంక్షోభం ఏర్పడినప్పుడల్లా, పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తిగా బంగారంలో పెట్టుబడులు పెంచుతారు. రాయిటర్స్ ద్వారా ఉటంకించిన నివేదిక ప్రకారం, ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధరలు ఔన్సుకు $4,400 వరకు చేరుకోవచ్చు, అయితే 2026 జూన్ నాటికి ఇది $4,600 చుట్టూ ఉండవచ్చు. అయితే, వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. రాజకీయ అస్థిరత, సుంకాల వివాదాలు, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత వంటి కారణాల వల్ల పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారం వైపు ఆకర్షితులవుతారు. 2026 మధ్య నాటికి వెండి ధరలు ఔన్సుకు $57.50కి చేరుకోవచ్చని కూడా నివేదిక అంచనా వేసింది. అయితే, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కఠినంగా వ్యవహరిస్తే లేదా యూఎస్ ఆర్థిక వ్యవస్థ ఊహించిన దానికంటే మెరుగ్గా రాణిస్తే, దీనికి వ్యతిరేక ప్రభావం ఉండవచ్చు. బంగారం ధరలు తగ్గుతాయి.

# వైద్య సేవలకు సుస్తీ..!




రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవలకు సుస్తీ చేసింది. ఒకవైపున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్‌సి) డాక్టర్లు ఆందోళన చేస్తుండగా మరోవైపు ఎన్‌టిఆర్ వైద్య (ఆరోగ్యశ్రీ) సేవలను ఎపి స్పెషాలిటీ ఆస్పత్రి అసోసియేషన్ (ఆషా) నిలిపివేయడంతో ప్రజలకు వైద్య ఆరోగ్య కష్టాలు అధికమవుతున్నాయి. సీజనల్ జ్వరాలు, ఇతర రోగాలు పట్టిపీడిస్తున్న సమయంలో ఇటువంటి పరిస్థితి తలెత్తడం బాధాకరం. ఆందోళనలో వున్నది వైద్యులు, సేవలు నిలిపేస్తామన్నది ఆషా అయినప్పటికీ ఈ స్థితి ఉత్పన్నం కావడానికి మాత్రం ప్రభుత్వమే కారణం. కాబట్టి పరిష్కరించే బాధ్యత కూడా ముమ్మాటికీ సర్కారు వారిదే! త్వరితగతిన చక్కదిద్దకపోతే రాష్ట్రం 'అనారోగ్యాంధ్రప్రదేశ్'గా దిగజారవచ్చు. ఆరోగ్యమే మహా భాగ్యం. కాబట్టి గుంటూరు, విజయవాడ ఘటనల్లాంటి ప్రమాద ఘంటికలు మోగకముందే ప్రభుత్వాధినేత మేలుకోవడం ఎంతో అవసరం.పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందించే ఎన్‌టిఆర్ వైద్య సేవ పథకం కింద ప్రైవేటు ఆసుపత్రులకు ఏడాది నుంచి బిల్లులు చెల్లించకపోవడంతో ఈ పథకం కింద వైద్య సేవలను ఎన్‌టిఆర్ వైద్యసేవల నెట్‌వర్క్ ఆస్పత్రులు శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిలిపివేశాయి. రూ.2,700 కోట్ల బిల్లుల బకాయిలు ఏడాది నుంచి పేరుకుపోయాయని, బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వం కనీస స్పష్టత ఇవ్వడం లేదని కూడా ఆషా వాపోయింది. 2005 నుంచి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం అమలవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌టిఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ కింద 894 ప్రయివేటు ఆస్పత్రులున్నాయి. గతంలో వున్న వైద్య ఖర్చుల పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతామనీ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ తీసుకొస్తామనీ టిడిపి కూటమి ప్రభుత్వం గొప్పగా చెప్పింది. ఈ మేరకు ఇన్సూరెన్స్ కంపెనీల నుండి టెండర్లనూ ఆహ్వానించారు. కానీ ఇప్పుడున్న ఐదు లక్షల కవరేజికే ముప్పు ఏర్పడడం ఓ విషాదం. అయితే బకాయిలపై స్పష్టతనిచ్చి పరిష్కరించవలసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి బకాయిల పాపం గత ప్రభుత్వానిదేనని తప్పించుకోవడం సబబు కాదు. అధికారంలో ఎవరున్నా అది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతగానే అందరూ భావిస్తారు. రాజ్యాంగం, చట్టాలు అదే చెబుతున్నాయి. కాబట్టి నెపాలు మోపడం కాకుండా ప్రజలకు వైద్య సేవలు ఆటంకం లేకుండా ఉచితంగా అందించేందుకు చర్యలు చేపట్టాలి.వైద్య విద్య పిజి కోర్సుల్లో ఇన్ సర్వీస్ కోటా 15 నుంచి 20శాతం అన్ని విభాగాల్లో ఐదేళ్లపాటు కొనసాగించాలని, కొన్ని దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ పిహెచ్‌సి వైద్యులు ఇప్పటికే ఆందోళన చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న వైద్యులవి గొంతెమ్మ కోర్కెలు కావు. గత ఇరవయ్యేళ్లుగా పదోన్నతులు లేక కొంతమంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగానే కొనసాగుతున్నారన్న వారి ఆవేదన సర్కారు పట్టించుకోవాల్సిందే! పిజి కోటా విషయం ఈ ఏడాది మాత్రమే కొనసాగిస్తామని, అనంతరం ఖాళీలను బట్టి కోటాను నిర్ణయిస్తామని చర్చల్లో అధికారులు చెప్పడం సమంజసం కాదు. గత మూడేళ్లలో పిజి వైద్యులను అవసరానికంటే అధికంగా నియమించుకున్నట్లు, ఇన్ సర్వీసు కోటా ఏళ్ల తరబడి అమలుకు సాధ్యం కాదనడం ధర్మం కాదు. 20 శాతం ఇన్ సర్వీసు కోటా ఇస్తే ప్రభుత్వ అవసరానికి మించి పిజి వైద్యులు అందుబాటులోకి వస్తారని, వీరి సేవలు వినియోగించుకోవడానికి ఖాళీ పోస్టులు లేవంటే ఎలా? ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలందించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్ర స్థానాన లేదు. మానవాభివృద్ధి సూచికల్లోనూ మనం దిగువనే ఉన్నాం. ఇంకా డోలీ మోతలు సాగుతున్న రోజుల్లో ఖాళీ వైద్య పోస్టులు లేవంటే ఎలా? ఇప్పటికే ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పిపిపి విధానం తెచ్చినందుకు టిడిపి కూటమిపట్ల ప్రజలు కోపంగా ఉన్నారు. సీజనల్ వ్యాధుల పెరుగుదల నేపథ్యంలో పిహెచ్‌సి వైద్యుల ఆందోళన, ఆరోగ్యశ్రీ సేవల నిలుపుదల వంటి చర్యలతో వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వంపట్ల ప్రజాగ్రహం మరింతగా పెరగవచ్చు.

# హిందీపై తమిళనాడులో ఉక్కుపాదం.. పాటలు, సినిమాలపై బ్యాన్..!

చెన్నయ్ అక్టోబర్ 15: త్రిభాషా సూత్రంపై కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ విభేదాల నేపథ్యంలో విద్యా విధానాన్ని మార్చిన సీఎం స్టాలిన్ తాజాగా రాష్ట్రంలో హిందీ భాషకు వ్యతిరేకంగా కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో హిందీ భాషను నిషేధించే లక్ష్యంతో అసెంబ్లీలో ఓ బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. ఈ ప్రతిపాదిత చట్టంపై చర్చించేందుకు నిన్న రాత్రి న్యాయ నిపుణులు, ప్రభుత్వం మధ్య అత్యవసర సమావేశం జరిగినట్లు సమాచారం. రాష్ట్రం అంతటా హిందీ హోర్డింగ్‌లు, బోర్డులు, హిందీ సినిమాలు, హిందీ పాటలను నిషేధించే లక్ష్యంతో ఈ బిల్లును రూపొందించినట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. రాజ్యాంగానికి లోబడే దీన్ని రూపొందించినట్లు సమాచారం.తమిళనాడులో హిందీని బలవంతంగా రుద్దడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని డీఎంకే సహా పలు పార్టీలు ఆరోపిస్తోన్న విషయం తెలిసిందే.

తమిళనాడుపై బలవంతంగా హిందీ భాషను రుద్దడానికి వ్యతిరేకంగా ఆ రాష్ట్ర శాసనసభ ఇటీవలే ఓ తీర్మానం చేసింది. అధికార భాషలపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ నివేదికలోని సిఫారసులను అమలు చేయవద్దని ఆ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. సెప్టెంబర్ 9నరాష్ట్రపతికి ఈ కమిటీ నివేదించిన సిఫారసులు తమిళంసహా ఇతర రాష్ట్రాల భాషలకు, వాటిని మాట్లాడే ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా



ఉన్నాయంటూ సీఎం ఎంస్టాలిన్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంతోపాటు హిందీయేతర భాషలు మాట్లాడే రాష్ట్రాలకు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇచ్చిన హామీకి పార్లమెంటరీ కమిటీ సిఫారసులు వ్యతిరేకంగా ఉన్నాయని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. దీన్ని అసెంబ్లీ ఆమోదించింది.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పోటీ చేస్తుందా..? లేక మజ్లిస్ పోటీ చేస్తుందా..?

## లేక మజ్లిస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ సింబల్ మీద పోటీ చేస్తున్నాడా?

## అనుమానం వ్యక్తం చేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

ఇప్పుడు అందరి దృష్టి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కేంద్రీకృతమైందని ఇప్పుడున్న పరిస్థితుల్లో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పోటీ చేస్తుందా? లేక మజ్లిస్ పోటీ చేస్తుందా? లేక మజ్లిస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ సింబల్ మీద పోటీ చేస్తున్నాడా? అన్న అనుమానం కలుగుతోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ, ఇప్పుడున్న కాంగ్రెస్ అభ్యర్థి గతంలో ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ వచ్చిన తర్వాత, నేరుగా ఎంఐఎం అధినేత దగ్గరకు వెళ్లి కాళ్లమీద పడి ఆశీర్వాదం తీసుకున్నారు.దీన్నిబట్టి స్పష్టంగా తెలుస్తోంది.. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఎంఐఎంకి చెందిన వారే.గతంలో ఎంఐఎం గుర్తు 'పతంగి' మీద పోటీ చేశారు. ఇప్పుడూ ఎంఐఎంకు చెందిన వ్యక్తే, కానీ ఈసారి హస్తం గుర్తు మీద కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు. ఇది ప్రజలను మోసం చేసే చర్యే. ఈరోజు ఎంఐఎం పార్టీ కాంగ్రెస్ మద్దతుతో గెలవాలనే ఆలోచనతో, ఎంఐఎంకు చెందిన అభ్యర్థిని కాంగ్రెస్ టికెట్ మీద పోటీకి దింపుతోంది. ఎంఐఎం?కాంగ్రెస్ మధ్య బంధం స్పష్టంగా కనపడుతోంది.గతంలో ఎంఐఎం బీఆర్ఎస్ తో కూడా కాపురం చేసింది. ఎంఐఎం మద్దతుతోనే గతంలో సిటీలో బీఆర్ఎస్ కొన్ని సీట్లలో గెలిచింది.గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ? రెండూ కలిసి సిటీని, జీహెచ్ఎంసీని నిర్లక్ష్యం చేశాయి.జూబ్లీహిల్స్ లో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు సరిగా లేవు. ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేని నియోజకవర్గం జూబ్లీహిల్స్. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణ.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ ను విశ్వనగరంగా చేస్తామని చెప్పి, విషాదనగరంగా మార్చింది.కాంగ్రెస్ పార్టీ గెలిచాక వంద రోజుల్లో హామీలు పూర్తి చేస్తామని చెప్పారు. ఆరు గ్యారంటీలు, 420 వాగ్ధానాలు చేశారు. కానీ ఇంతవరకు నెరవేర్చలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడేదంతా 420 కేసుల్లానే మిగిలింది.దేశ వ్యాప్తంగా, ఇటు తెలంగాణలో నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం స్పష్టంగా కనపడుతోంది. జూబ్లీహిల్స్ ప్రజలు గమనించాలి.తెలంగాణలో 8 ఎంపీ సీట్లలో బిజెపిని గెలిపించి ఆదరించారు. అదేవిధంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కూడా బిజెపిని గెలిపించాలని కోరుతున్నాను.రేపు అసలైన ప్రతిపక్షంగా, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను నిలదీసి, వాటిని అడ్డుకుంటాం.బీఆర్ఎస్ కు ఓటు వేస్తే ప్రజలకు లాభం లేదు. ఎందుకంటే ఆ పార్టీలోని నాయకులు ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో చేరుతారనేది తెలియదు.కాబట్టి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థికి అవకాశం ఇచ్చి, అసలైన ప్రతిపక్షంగా బలపరచి, అసెంబ్లీలో ప్రజావాణిని బలంగా వినిపించేలా బిజెపిని గెలిపించాలని కోరుతున్నాను.ప్రజలు ఇప్పుడు బిజెపి వైపు చూస్తున్నారు. బిజెపి ఖచ్చితంగా జూబ్లీహిల్స్ లో గెలుస్తుందని నమ్ముతున్నాను.జూబ్లీహిల్స్ ప్రజలందరూ రాజకీయ చైతన్యంతో ఆలోచించి, బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్యాణ్ నాయక్,బిజెపి ఎస్టి మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్,బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ , పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు , తదితరులు పాల్గొన్నారు.భారతీయ జనతా పార్టీలో పెద్దఎత్తున చేరికలు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన, వికసిత్ భారత్ లక్ష్యంగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఈరోజు భారతీయ జనతా పార్టీలో వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారికి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అందులో భాగంగానే ఈరోజు ఖమ్మం నుంచి డాక్టర్ కాసాని మారుతి గౌడ్రితో పాటు లండన్ నుంచి ఎన్నారై శశి మరియు వారి బృందం బిజెపిలో చేరారు. అదేవిధంగా దేవరకొండ, నాగర్ కర్నూలు నియోజకవర్గాల నుంచి కూడా నాయకులు బిజెపిలో చేరారు.

## అక్షరమే ఆయుధంగా నిజాం నిరంకుశత్వంపై పోరాడిన..

# కలం వీరుడు షోయబుల్లాఖాన్...

**(పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

అక్షరాన్ని అగ్నికణంలా మార్చి రజాకార్ల రాక్షసత్వంపై ఓ కలం వీరుడు కదమ్ తాల్ చేశాడు.. నిప్పుకణికల్లాంటి అక్షరాలతో నిజాం వెన్నులో వణకుపుట్టించాడు..ఆయనే షహీద్ షోయబుల్లా ఖాన్. హైదరాబాద్ విముక్తి కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన తెలంగాణ నిప్పు రవ్వ షోయబుల్లా ఖాన్. 1948 అగస్ట్ 22న కాసీం రజ్వీ గుండాలు షోయబుల్లాఖాన్ ను అంతం చేశాయి. ఈ రోజు ఖాన్ జయంతి సందర్భంగా ఆయన వీరోచిత పోరాటాన్ని తెలుసుకుని స్ఫూర్తి పొందుదాం. నిరంకుశత్వానిదే నిర్బంధమయితే అక్షరమే ఆయుధమవుతుంది. కత్తుల కోలాటంపై కలం కన్నెర్ర చేస్తుంది. ఆ కలానికి షహీద్ షోయబుల్లాఖాన్ ఖలేజా తోడయితే పెత్తనాన్ని ధిక్కరించే స్వేఛ్చాగీతం పురుడు పోసుకుంటుంది. పీడనను ఎదురించే పిడికిళ్లు బిగుసుకుంటాయి.ఒక్క సిరాచుక్కతో లక్షమెదళ్లలో తిరుగుబాటు బీజాలు మొలకెత్తుతాయి. షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించారు. తండ్రి హబీబుల్లాఖాన్. నిజాం ప్రభుత్వంలో రైల్వేలో పనిచేస్తుండడంతో హైదరాబాద్ కు బదిలీ అయ్యింది. తల్లి లాయహున్నీసా బేగం. షోయబుల్లాఖాన్ వీరికి ఏకైక సంతానం. వీరి కుటుంబం ఉత్తరప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది.ఉస్మానియా యూనివర్సిటీలో షోయబుల్లా ఖాన్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాడు.తెలంగాణ అగ్నిగోళంలా మండుతోన్న కాలమది. దొరల దోపిడీ సాగదంటూ సామాన్యుడు సమరం సాగిస్తున్న సమయమది. రజాకార్ల రాక్షసత్వాన్ని ఎదురిస్తూ హైదరాబాద్ లో రగల్ జెండా రెపరెపలాడుతున్న రోజులవి. సరిగ్గా అప్పుడే గుండెల నిండా ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుంచి షోయబుల్లా ఖాన్ బయటకొచ్చాడు. తాను చదివిన చదువుకు కోరుకుంటే ఏ ఉద్యోగమైనా కాళ్ల దగ్గరకే వచ్చేది. నిర్బంధాన్ని ప్రశ్నించే ధైర్యం నరనరాన పాకుతుంటే.. తలదించుకుని ఉద్యోగం చేయాలా? అందుకే అక్షరాన్ని ఆయుధంగా మార్చి నియంతృత్వంపైనే సమరం చేయాలనుకున్నాడు ఖాన్. జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు..ఉర్దూ అధికార భాషగా ఉన్న ఆ కాలంలో పత్రికలన్నీ నిజాంకు అనుకూలంగా ఉండేవి, ఏవో ఒకటి రెండు పత్రికలు తప్ప. షోయబుల్లాఖాన్ అలాంటి పత్రికనే ఎంచుకున్నాడు. తేచ్ అక్బార్ లో చేరాడు. రజాకార్లు, భూస్వాముల ఆగడాలపై ప్రతీరోజూ అక్షరాలను ఎక్కుపెట్టాడు. ప్రశ్నించే ధైర్యాన్ని ప్రజలకు అందించాడు..అందుకే తేజ్ అక్బార్ ను నిజాం ప్రభుత్వం నిషేధించింది. కణకణమండుతోన్న నిప్పుకణిల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు అవకాశం ఇవ్వడానికి రయ్యత్ ముందుకొచ్చింది. అక్కడ షోయబుల్లాఖాన్ ఆవేశానికి అక్షరాలు కట్టలు తెంచుకున్నాయి. ఆ కలంపోటు నిజాంను ఉక్కిరిబిక్కిరిచేసింది. దీంతో దాన్ని బంద్ చేయించాడు..నిజాం దౌర్జన్యాన్ని ఎదురించడానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదనుకున్నాడు షోయబుల్లాఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. అందులో షోయబుల్లా పెన్ను గన్నయింది. బుల్లెట్లలా అక్షరాలు నిజాం గుండెల్లోకి దూసుకెళ్లాయి. ఆయన రాతలు రజాకార్లకు వాతలు పెట్టాయి. వెన్నులో వణుకుపుట్టడంతో కాసీం రజ్వీ నుంచి బెదిరింపు లేఖ వచ్చింది. అయినా షోయబుల్లాఖాన్ అక్షరాలు తడబడలేదు.మరిన్ని అన్యాయాలను ఎండగట్టాడు. ఎర్రకోటపై నిజాం జెండా ఎగరవేస్తానన్న రజ్వీ ప్రకటనతో షోయబుల్లాఖాన్ రక్తం కుతకుతలాడింది. రజ్వీ దురహంకారాన్ని ఇమ్రోజ్ లో తీవ్రంగా వ్యతిరేకించాడు. నిజాంను వ్యతిరేకిస్తూ వార్తలు రాస్తే చేతులు నరికేస్తామని, పత్రికను సర్వనాశనం చేస్తామని రజ్వీ బహిరంగంగానే బెదిరించాడు..అయినా షోయబుల్లా ఖాన్ తగ్గలేదు. సత్యాన్వేషణలో ప్రాణాలు పోవడం గర్వించాలన్న విషయమన్నాడు.1948 అగస్టు 22.. కాచిగూడలోని ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధరాత్రి ఇంటికి బయలుదేరాడు షోయబుల్లా. బావమరిది ఇస్మాయిల్ ఖాన్ కూడా ఉన్నాడు పక్కనే. ఇంతలో.. ఎక్కడి నుంచి వచ్చారో తెలియదు..ఒక్కసారిగా పదిమంది దుండగులు షోయబుల్లాఖాన్ పై విరుచుకుపడ్డారు.

తన రాతలతో రజ్వీ గుండెకు చెమటలు పట్టించిన ఆ ధీరుని చేతులను నరికేశారు. భయమంటే తెలియని ఆ గుండెపైకి బుల్లెట్ల వర్షం కురిపించారు. అడ్డుకోబోయిన ఇస్మాయిల్ నూ వదల్లేదు. అయితే తుపాకీ చప్పుళ్లు విని స్థానికులు బయటకురావడంతో దుండగులు పారిపోయారు. నెత్తిటి మడుగులో ఉన్న షోయబుల్లాను ఉస్మానియాకు తరలించారు. రెండు గంటల తరువాత స్పృహలోకి వచ్చిన షోయబుల్లా..ఇమ్రోజను కొనసాగించమన్నాడు. ధర్మానిదే గెలుపని కన్నుమూశాడు.. హైదరాబాద్.. భారత్ లో విలీనం కావాలన్నది షోయబుల్లాఖాన్ కల. దాని కోసం నడిరోడ్డు మీదనే ప్రాణాలను బలిపెట్టాడు. కానీ అలాంటి త్యాగమూర్తికి తగినంత గౌరవం దక్కలేదు. తెలంగాణ నిప్పురవ్వ కు ట్యాంక్ బండ్ పై గజం జాగా దక్కలేదు.



తర్వాతి తరాలు తెలుసుకోవడానికి షోయబుల్లాఖాన్ చరిత్ర పాఠ్యాంశాల్లో లేదు. పోరుగడ్డ విముక్తి కోసం ఆఖరిశ్వాస వరకు పోరాడిన షోయబుల్లాఖాన్ చరిత్ర చీకట్లో కలిసింది..దేహంతో మొదలయ్యే జీవన ప్రస్థానం దేహంతోనే అంతమవుతుంది.

కాని ఓవీరుని రక్తపు చుక్కవేల వీరులకు జన్మనిస్తుంది. ప్రాణం తీయవచ్చు. కాని ఆశయాన్ని చంపలేరు. అందుకే అక్షరమే ఆయుధంగా నిరంకుశత్వంపై పోరాడిన కలం వీరుడు షోయబుల్లాఖాన్ వారసత్వాన్ని తెలంగాణ జర్నలిస్టులు కొనసాగిస్తున్నారు.

# పొంగులేటిపై వరంగల్ మంత్రులు గరం..గరం..



వరంగల్, అక్టోబరు 12 : మంత్రుల మధ్య వివాదం ముదురుతోంది. వరంగల్ ఎపిసోడ్ కొత్త టర్న్ తీసుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఫిర్యాదు చేశారు.తెలంగాణ మంత్రుల మధ్య చెలరేగిన వివాదంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంత్రుల మధ్య మనస్పర్థలు తమ కుటుంబ సమస్య లాంటిదన్నారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ తనతో మాట్లాడారని తెలిపారు. సమాచారం లోపం వల్ల చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని, వాటిని పెద్దవి చేసి చూపొద్దని కోరారు. సీఎం రేవంత్ తో మాట్లాడి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.మంత్రి పొంగులేటిపై ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ తనకు ఫిర్యాదు చేశారని తెలిపిన మహేశ్ కుమార్ గౌడ్.. ఈ సమస్యను తాను, సీఎం రేవంత్ పరిష్కరిస్తామన్నారు.వరంగల్ ఎపిసోడ్ కొత్త టర్న్ తీసుకుంది. నిన్నటివరకు కొండా సురేఖ.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఫిర్యాదు ఇచ్చారని భావించారు. కానీ, కొండా సురేఖతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సీతక్క కూడా కంప్లైంట్ ఇచ్చినట్లు పీసీసీ చీఫ్ తెలిపారు. మేడారం జాతరకు సంబంధించిన అంశంలో మంత్రుల మధ్య వివాదం తలెత్తింది. మేడారం జాతర పూర్తిగా సీతక్క నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. కొండా సురేఖ దేవాదా య శాఖ పరిధిలోకి వస్తుంది.ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ఇంఛార్జ్ మంత్రి హోదాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడ దాదాపు 71 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను తన అనుచరులకు కట్టబెట్టాలని ప్లాన్ చేశారని మహిళా మంత్రులు ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చే పనులకు సంబంధించి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నారు అంటూ కంప్లైంట్ ఇచ్చారు. మంత్రి పొంగులేటిపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాయడంతో పాటు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ కి ఫిర్యాదు చేశారు మంత్రి కొండా సురేఖ.దీనిపై స్పందించిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. సీఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు.

**మంత్రుల మధ్య టెండర్ల వార్ తెరపైకి..**

మేడారం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా కొనసాగుతున్న పనులను మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రుల మధ్య టెండర్ల వార్ తెరపైకి రావటంతో పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ఇద్దరు మంత్రుల మధ్య పంచాయితీ వెనుక మరో కారణం కూడా ఉందన్న టాక్ వినిపిస్తోంది. కాంట్రాక్ట్ పంపకాల్లో తేడాలవల్లే విషయం రచ్చకెక్కిందనే టాక్ నడుస్తోంది.తన జిల్లాలో..పైగా తన శాఖలో జరిగే పనుల్లో పొంగులేటి జోక్యం ఏంటని సన్నిహితుల దగ్గర కొండా సురేఖ వాపోతున్నారట. ఇదే విషయంలో అంతర్గత పోరు కాస్త ఇప్పుడు రచ్చకెక్కినట్లు టాక్ వినిపిస్తోంది.

అయితే ఈ మధ్యే మంత్రి పొన్నం చేసిన దున్నపోతు కామెంట్స్‌పై పెద్ద దుమారమే లేచింది. దళిత సంఘాలు, మంత్రి అడ్లూరి డిమాండ్‌తో పెద్ద రచ్చ అయింది.దీంతో పీసీసీ చీఫ్ ఇద్దరు మంత్రులతో మాట్లాడి..పొన్నంతో క్షమాపణ చెప్పించి..అందరూ కలిసి టిఫిన్ చేసి ఇష్యూ సమసిపోయినట్లు చెప్పుకొచ్చారు.

ఆ ఇష్యూ అలా చల్లబడ్డదో లేదో ఒక్క రోజు గ్యాప్లోనే మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ వార్ వెలుగులోకి వచ్చింది. మరి ఈ వివాదానికి పార్టీ పెద్దలు, సీఎం రేవంత్ ఎలా ఫుల్ స్టాప్ పెడుతారో చూడాలి మరి. కాగా, ఇటీవల మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం విషయంలోనూ మహేశ్ కుమార్ గౌడ్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించారు. మంత్రులు పొన్నం, అడ్లూరి మధ్య రాజీ కుదర్చడంలో ఆయన కీ రోల్ ప్లే చేశారు.

# 15 నెలల్లో ఏడు ప్లాంట్లు..
# కంపెనీలను ఆకర్షిస్తున్న కర్నూలు జిల్లా

కర్నూలు,అక్టోబరు 13: ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలోనే గత 15 నెలల కాలంలో ఏపీలో 12 వేలకోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థ ముందుకు వచ్చాయి. తాజాగా కర్నూలు జిల్లాలో రిలయన్స్ సంస్థ రూ.1700 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లాలోనే ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు కానుండటం విశేషం.ఏపీలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగం గత 15 నెలల కాలంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి రూ.12 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చినట్లు లెక్కలు చెప్తున్నాయి. ఏపీలో 12 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చాయి. ఇందులో ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కర్నూలు జిల్లాలో రూ.1700 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనుంది.మరోవైపు ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కర్నూలు జిల్లాలో ఎక్కువగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటవుతున్నాయి. ఈ 15 నెలల కాలంలో ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు కర్నూలులోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభం కావటం విశేషం. ఇటు హైదరాబాద్, అటు బెంగళూరుకు సమాన దూరంలో ఉండటం కర్నూలు జిల్లాకు కలిసి వస్తోంది. కర్నూలు నుంచి హైదరాబాద్ రోడ్డు మార్గంలో రావాలంటే మూడు గంటలు సమయం పడుతుంది. అలాగే కర్నూలు నుంచి బెంగళూరుకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఐదు గంటలు పడుతుంది. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లావైపు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. రోడ్డు మార్గం ద్వారా ఉత్పత్తుల రవాణా సులభంగా, వేగంగా జరపవచ్చనే ఆలోచనతో కర్నూలు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది.కర్నూలు జిల్లాలోని ఓర్వకల్‌లో సాఫ్ట్ డ్రింక్స్,



పండ్ల రసాల ప్లాంట్ ఏర్పాటు చేయాలనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతిపాదనను ఏపీ కేబినెట్ ఇటీవల ఆమోదించింది. ఈ ప్లాంట్‌ను దాదాపు రూ.1,700 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా దాదాపు 1,200 మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా. పశువుల దాణా, గోతాముల తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 11 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ కంపెనీ దాదాపు రూ. 450 కోట్లతో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది.కుప్పం నియోజకవర్గంలో రూ.250 కోట్లతో మహిళా స్వయం సహాయక బృందం పాడి, పశువుల దాణా ప్లాంటును ఏర్పాటు చేస్తోంది.

అలాగే కుప్పం నియోజ కవర్గంలోని శాంతిపురంలో రూ.430 కోట్లతో మదర్ డెయిరీ పండ్ల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే ఏస్ ఇంటర్నేషనల్ రూ.750 కోట్లతో కుప్పం నియోజకవర్గంలో భారీ డెయిరీని ఏర్పాటు చేస్తోంది.మరోవైపు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఏపీ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వెల్లడించారు. పామాయిల్ తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి రూ.250 కోట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిఫైనరీ ఏర్పాటు చేయనుందని వెల్లడించారు. ఏబీఎస్ ప్రోటీన్స్ అనే సంస్థ రూ.400 కోట్లతో ఏపీలో చికెన్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసిందని వెల్లడించారు. ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్‌లోక వేయి కోట్లు పెట్టుబడులు రాబట్టినట్లు మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వివరించారు.

## మారిపోనున్న హైదరాబాద్ రూపురేఖలు
# ఆరు నెలల్లో 922 కొత్త ప్రాజెక్టులు

హైదరాబాద్,అక్టోబరు 12 : మొన్నటి వరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిందన్నారు.. కొత్త ప్రాజెక్టులు ఏవీ రాడం లేదన్నారు. ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పడిపోయిందని వెల్లడించారు. హైడ్రా కారణంగా విశ్వనగరం ఇమేజ్ డ్యామేజ్ అవుతోందని పేర్కొన్నారు. కానీ, కాస్త ఓపిక పట్టారు. దీంతో హైదరాబాద్ నగరం రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ పుంజుకుంది. విక్రయాల రేటు స్వల్పంగా పెరిగినా, నిర్మాణ అనుమతుల సంఖ్య చూస్తే మార్కెట్‌పై భారీ నమ్మకం పెరుగుతోందని స్పష్టమవుతోంది.2025 తొలి అర్ధభాగంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) మొత్తం 922 లేఅవుట్‌లు, ఆకాశహర్మ్యాల ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసింది. ఇదే వేగం కొనసాగితే, సంవత్సరం చివరి నాటికి అది 1,800కు పైగా చేరే అవకాశం ఉందని నగర ప్రణాళికా అధికారుల అంచనా. ఈ అప్రూవల్స్ ప్రధానంగా సమతుల్యంగా విస్తరిన ప్రాంతాలకు కేంద్రీకృతమవుతున్నాయి. ఐటీ కారిడార్ (గచ్చిబౌలి, నానకరాం గుడా, కోండాపూర్)శంషాబాద్, మెడ్చల్, శంకరపల్లి ఘట్‌కేసర్ వంటి పరిసర ప్రాంతాలు హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్–2, ఔటర్ రింగ్ రోడ్ అప్‌గ్రేడ్‌లు, రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణం వంటి పెద్ద ప్రాజెక్టులు రియల్ ఎస్టేట్ వేగాన్ని పెంచుతున్నాయి. వీటితో పాటు “ట్రిపుల్ ఆర్ ప్రాజెక్ట్”లు, కొత్త ఇండస్ట్రియల్ కారిడార్‌లు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలు కూడా రియల్ ఎస్టేట్ వృద్ధికి బలమైన నేపథ్యాన్ని అందిస్తున్నాయి.సమగ్ర ప్రణాళిక, వేగవంతమైన అనుమతులు, నిరంతర మౌలిక వసతుల విస్తరణతో హైదరాబాద్ ఇప్పుడు దక్షిణ భారతదేశంలో ప్రధాన రియల్ ఎస్టేట్ కేంద్రంగా మరింత స్థిరపడుతోంది. ప్రాజెక్టు అప్రూవల్స్‌సంఖ్య ఈ నగరం భవిష్యత్ నగర మోడల్‌గా ఎదుగుతున్నదని సూచిస్తోంది.ప్రస్తుత అప్రూవల్స్ కేవలం నిర్మాణ దశకే పరిమితం కావడం లేదు.. ఇవి దీర్ఘకాల నగర విస్తరణకు మార్గం చూపిస్తున్నాయి. మధ్యతరగతి కొనుగోలుదారులకు సరసమైన ధరల్లో గృహాలు అందుబాటులో ఉంటే, రాబోయే కాలంలో డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉప్పల్ నుంచి మెహిదీపట్నం వరకు.. విశ్వనగరంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్‌ను నిత్య నూతనంగా ఉంచేందుకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు పాలకులు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నగరంలో రద్దీ తగ్గింపుపై దృష్టిపెట్టింది. ఈ క్రమంలో ఫోర్త్ సిటీ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. మూసీ పునరుజ్జీవం కోసం ప్రణాళిక రూపొందించారు. తాజాగా నగరంలో పెరుగుతున్న వాహన రద్దీ, ప్రమాదాల నేపథ్యంలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని ట్రిపుల్‌ఎటీ?హైదరాబాద్ సంస్థ రద్దీ కూడళ్లపై తాత్కాలిక, దీర్ఘకాలిక పరిష్కారాల కోసం అధ్యయనం ప్రారంభించింది. ఇప్పటికే 21 అత్యధిక ట్రాఫిక్ పాయింట్లను గుర్తించగా, మరిన్ని ప్రాంతాలను పరిశీలించి నివేదిక సమర్పించనుంది. ఈ ప్రాంతాల్లో స్కైవేలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్‌లు నిర్మించేలా ప్రణాళిక రూపొందిస్తారు. ఉప్పల్ జంక్షన్‌లో ట్రాఫిక్‌ను తగ్గిస్తూ మెట్రో స్టేషన్‌తో అనుసంధానించబడిన ఫుట్‌వే ఇప్పటికే మంచి ఫలితాలు ఇస్తోంది. ప్రస్తుతం మెహిదీపట్నంలో స్కైవే పనులు కొనసాగుతున్నాయి. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జేఎన్టీయూ జంక్షన్ వద్ద సర్వేలు ప్రారంభమయ్యాయి. త్వరలో మియాపూర్, ఐకియా, ఎల్బీనగర్, ఐటీ కారిడార్‌లోని 10?15 కీలక కూడళ్లలో కూడా స్కైవేలు అమలుకాబోతున్నాయి. నగరంలో రద్దీ ప్రాంతాల సంఖ్య అధికంగా ఉండగా, ప్రభుత్వ నిధులపై మాత్రమే ఆధారపడకూడదని హెచ్ఎండీఏ భావిస్తోంది. కొన్నిచోట్ల పీపీపీ విధానంలో నిర్మాణంచేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుల్లో మాల్స్, ఐటీ భవనాలు, మెట్రో స్టేషన్లతో నేరుగా కలుపుకునే మార్గాలు ఏర్పాటు చేయడం లక్ష్యం. ఇది పాదచారుల కదలిక సులభతరం చేయడంతో పాటు ట్రాఫిక్ ఒత్తిడిని గణనీయంగా తగ్గిస్తుంది.

# 40 ఏళ్లుగా రిపేర్ లేని రోడ్డు...

పూణె, అక్టోబరు 13: మన భారతదేశంలో కొన్ని ప్రయాణాలు చేసేటప్పుడు గతుకుల రోడ్లు.. డ్యామేజ్ అయినా రహదారులు కనిపిస్తూ ఉంటాయి. అయితే కొత్తగా వేసిన రోడ్డు సైతం కొన్ని రోజుల తర్వాత వెంటనే గుంతలు పడడం లేదా డ్యామేజ్ అవ్వడం జరుగుతుంది. కానీ పూణేలోని ఓ రోడ్డు 48 సంవత్సరాల కిందట వేయగా.. ఇప్పటివరకు ఆ రోడ్డు చెక్కుచెదరకుండా ఉంది. అంతేకాకుండా 2.5 కిలోమీటర్ల వరకు ఒక్క గుంత కూడా కనిపించదు. అసలు విషయం ఏంటంటే ఈ రోడ్డు నిర్మించే ముందే కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి ఒక సవాలు విసిరారు. 10 సంవత్సరాల వరకు ఈ రోడ్డుపై ఒక్క గుంత ఉన్న కూడా తిరిగి రోడ్డు మొత్తం వేస్తామని అన్నారు.. కానీ 48 సంవత్సరాల వరకు ఆ రోడ్డు నాణ్యతతో ఉంది. ఇంతకీ ఆ రోడ్డు పూణేలో ఎక్కడ ఉంది? దీనిని నిర్మించింది ఎవరు? ఆ తర్వాత వీరికి జరిగిన నష్టం ఏంటిపూణే లోని జంగ్లీ మహారాజ్ రోడ్.. దీనినే ప్రస్తుతం ఏఓ రోడ్డు అని పిలుస్తున్నారు. శివాజీ నగర్ నుంచి దక్కన్ జింఖానా వరకు 2.5 కిలోమీటర్ల వరకు 6 రోడ్డు కనిపిస్తుంది. దీనిని 1976 జనవరిలో ప్రారంభించారు. 1972లో మహారాష్ట్రలో కరువు, మరదల కారణంగా పూణేలోని చాలా ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసం అయ్యాయి. ఆ సమయంలో కొందరు రాజకీయ నాయకులు మాట్లాడుతూ ముంబైలోని రోడ్లు ఎన్నో వరదలు వచ్చినా కూడా తట్టుకొని ఎందుకు ఉంటున్నాయి? అన్న ప్రశ్నలు లేవనెత్తారు. దీంతో ముంబైకి చెందిన రెకాండో అనే సంస్థ హార్ట్ మిక్స్ హాట్ ఎతిలీ అనే టెక్నాలజీతో రోడ్లను నిర్మిస్తుందని కొందరు చెప్పారు. ఈ రికనీడో సంస్థను పార్కి సోదరులు నడిపేవారు. ఈ విషయం తెలుసుకున్న పూణేలోని కార్పొరేటర్ శ్రీకాంత్ శిలోరే పట్టుదలతో పార్కి బ్రదర్స్ కు శివాజీ నగర్ రోడ్డు కాంటాక్ట్ గా అప్పగించారు.అయితే వారు కాంటాక్ట్ లో పేర్కొన్న ప్రకారం.. 10 సంవత్సరాల వరకు రోడ్డు నాణ్యత దెబ్బతింటే తిరిగి పూర్తిగా నిర్మిస్తామని సవాల్ విసిరారు. వీరు ఈ రోడ్డు నిర్మించే సమయంలో నాణ్యతను ఉపయోగించి హాట్ ఎతిలీ టెక్నాలజీని ఉపయోగించారు. భవిష్యత్తులో కేబుల్స్, తుఫాను వంటి నీటి కాలువల కోసం రోడ్డు అంచున ప్రత్యేకంగా దక్టులను ఏర్పాటు చేశారు.ఈ విధంగా వారు వేసిన రోడ్డు 48 సంవత్సరాల వరకు నాణ్యతతో కూడుకొని ఉంది. ఇప్పటివరకు ఈ రోడ్డుపై ఎక్కడ గుంత ఏర్పడలేదు. 2010లో స్వల్ప మరమ్మతులు మినహా రోడ్డుకు నిర్వహణ ఖర్చులు ఎక్కడ అవసరం పడలేదు. అయితే దురదృష్టం ఏంటంటే ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత రికండో కంపెనీకి మళ్లీ కొత్త ప్రాజెక్టు రాలేదు. పార్కి బ్రదర్స్ వయసు ఎక్కువగా కారణంగా వారు మరో ప్రాజెక్టు చేపట్టలేదు అన్న ప్రచారం ఉంది. ఇటీవల వేసిన చాలా రోడ్లు, బ్రిడ్జిలు ఏడాది తిరగకముందే నాణ్యతను దెబ్బతింటున్నాయి. అలాంటి వారికి ఈ ఏఓ రోడ్డు స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు.

### ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై

# అవగాహన ఉండాలి

## గుండెపోటు సమయంలో గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ : గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ కార్డియో పల్మనరీ రెసిసికేషన్,పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దని అన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని,

అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి వైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు.

# పరకామణి పాపం ఎవరిది...?

తిరుమల, అక్టోబరు 16: దేవ దేవుడి సన్నిధి. ఏడు కొండల వాడి ఖజానా. శేషాద్రివాసుడి హుండీ లెక్కించే అవకాశమే అదృష్టం. కానీ అందులో కూడా చేతివాటం ప్రదర్శించి పాపం అంటగట్టుకున్నారు కొందరు. తిరుమల తిరుపతి దేవస్థానం పరికామణి విభాగంలో జరిగిన దొంగతనం కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ 920 డాలర్లు కొట్టేశారని టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది. ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు కరెక్ట్ అన్న వివాదం మొదలైంది. ఈ చోరీపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగలేదని..ఓ జర్నలిస్టు హైకోర్టులో పిటిషన్ వేయడంతో మళ్లీ చర్చ స్టార్ట్ అయింది. పరకామణి చోరీ కేసుకు సంబంధించి..ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని హైకోర్టు సూచించింది. అయితే పోలీస్ అధికారులు కోర్టు ఆదేశాలను పాటించలేదని లేటెస్ట్‌గా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా పోలీస్ స్టేషన్లనే మూసివేయండి అంటూ ఘాటుగా స్పందించింది. దీంతో వెంటనే సీఐడీ అధికారులు రంగంలోకి దిగారు. పరకామణి కేసుకు సంబంధించి టీటీడీ పాలక మండలి తీర్మానాలు.. లోక్ అదాలత్‌లో రాజీ చేసిన ఫైల్స్ అన్ని పరిశీలించారు సీఐడీ అధికారులు. ఆ డాక్యుమెంట్స్ అన్నీ సీజ్ చేశారు. సీసీ పుటేజీను కూడా పరిశీలిస్తున్నామని అధికారులు చెప్తున్నారు.

పరకామణి చోరీ కేసు నమోదైన తిరుమల వన్ టౌన్ పీఎస్‌లో రికార్డుల పరిశీలించారు. లోక్ అదాలత్‌లో రాజీ తర్వాత..పరకామణి లెక్కింపులో చోరీ చేసిన రవికుమార్..టీటీడీకి రూ. 14 కోట్ల విలువైన ఆస్తులను విరాళంగా ఇచ్చినట్లు గుర్తించారు. అయితే రాజీ ద్వారా నిందితుడిపై చర్యలు నిలిపివేయడమే పెద్ద వివాదం అవుతోంది. ఈ విషయంపై ఇప్పటికే టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి ఈ మధ్యే ప్రెస్‌మీట్ పెట్టి మరీ అప్పటి టీటీడీ పెద్దలపై అలిగేషన్స్ చేశారు. స్వామివారి సొమ్మును స్వాహా చేస్తే చర్యలు తీసుకోకుండా..ప్రైవేటుగా సెటిల్ చేయడమేంటి..అలా చేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. శ్రీవారి హుండీని దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తిని కోర్టులో నిందితుడిగా ప్రవేశపెట్టకుండానే..లోక్ అదాలత్‌లో రాజీచేయడం, అతడు చోరీ చేస్తుండగా సీసీ పుటేజీకి చిక్కడం వంటి బలమైన ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకోకపోవడంపై కూటమి పెద్దలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.వంద కోట్ల వరకు శ్రీవారి హుండీ నుంచి దోచేశారని, 40 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను బినామీ పేర్లతో రాయించుకున్నారని..భూమన కరుణాకర్‌రెడ్డి టార్గెట్‌గా అలిగేషన్స్ చేస్తున్నారు కూటమి నేతలుఆ మధ్య టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి బయటపెట్టిన వీడియోతో తిరుమల వేదికగా రాజకీయం మరోసారి వేడెక్కింది. అయితే తన మీద వచ్చిన ఆరోపణలపై భూమన కరుణాకర్‌రెడ్డి కూడా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారు. తాను టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పరకామణిలో దొంగతనం జరిగినట్లు నిరూపిస్తే తల నరుక్కుంటానని సవాల్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రవికుమార్ శ్రీవారి హుండీ లెక్కింపులో దొంగతనం చేశారని భూమన అంటున్నారు.

రవికుమార్ కుటుంబ సభ్యులు పాప పరిహారంగా తమ ఆస్తులను టీటీడీకి రాసిచ్చారని చెప్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పరకామణిచోరీ జరిగిందని..రవికుమార్ అనే వ్యక్తి వెనుక వైసీపీ నేతలహస్తంఉందని కూటమి ఆరోపిస్తోంది. ఒకఉద్యోగి టీటీడీకి రూ. 14కోట్లు రాసిచ్చారంటే..శ్రీవారి ఖజానా నుంచిఎంత కొట్టేశారో అర్థం చేసుకోవచ్చంటున్నారు. పైగా రవికుమార్ నుంచి అప్పుడు టీటీడీలో కీలకంగా ఉన్న నేతలు ఆస్తులు రాయించుకున్నారని కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పుడు సీఐడీ విచారణతో ఇది ఎవరికి మెడకు చుట్టుకుంటుందోనన్న టెన్షన్ మొదలైంది. ఇప్పటికే రోజుకో ఇష్యూ ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. ఇప్పుడు పరకామణి ఎపిసోడ్ ఎటు దారితీయబోతోంతో..ఎవరెవరు బుక్ అవుతారో వేచి చూడాలి మరి.



# రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా రుషికొండ భవనాలు

విశాఖపట్టణం, అక్టోబరు 16: ఎన్నికలకు ముందు అదే రచ్చ. ఎన్నికలు అయిపోయి..15 నెలలు అవుతున్నా..ఆ భవనాల చుట్టే ఏపీ పాలిటిక్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఆ కట్టడాలు వైసీపీకి చేయాల్సినంత డ్యామేజ్ చేశాయి. కూటమికి కావాల్సిన ప్లస్ పాయింట్‌గా మారాయి. అయినా ఇప్పటివరకు రుషికొండ భవనాలు రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా ఉండిపోతున్నాయి. ప్రతీ నెల రోజులకోసారి ఏదో విధంగా సాగరతీరంలో వైసీపీ హయాంలో కొండను తవ్వేసి కట్టిన కట్టడాల మీదే డిస్కషన్ నడుస్తోంది.ఇప్పుడు మరోసారిలైమ్‌లైట్‌లోకి వచ్చేసింది రుషికొండ ఇష్యూ. విశాఖ సాగర తీరాన వైసీపీ హయాంలో కట్టిన రుషికొండ భవనాల రచ్చ క్లైమాక్స్‌కు చేరేలా కనిపిస్తోంది. సర్కార్ క్యాబినెట్ సబ్‌కమిటీ చర్చలు స్టార్ట్ చేయడంతో..రుషికొండ నిర్మాణాలను దేనికి యూజ్ చేస్తారనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. రుషికొండ భవనాలను ఏపీ సర్కార్ ఏం చేయబోతోంది?ప్రభుత్వమే వాడుకుంటుందా? రిసార్టులు, హోటల్స్ కోసం రెంట్‌కు ఇస్తారా? సబ్ కమిటీ సూచనలు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఇదంతా ఇలా ఉండగానే రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మార్చాలని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు వంటి వాళ్లు ప్రతిపాదించడం హాట్ టాపిక్ అవుతోంది.మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యి.. రుషికొండ భవనాలను ఏ విధంగా వినియోగించుకోవాలనే దానిపై చర్చించింది. ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న రుషికొండ కట్టడాలతో నెలకు రూ.25 లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయింటనెన్స్ ఖర్చులు భరించాల్సి వస్తోందని చెబుతోంది ప్రభుత్వం. గతంలో రూ.7 కోట్లు ఆదాయం వచ్చే చోట ఇప్పుడు ప్రభుత్వం ఎదురు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు మంత్రులు. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ప్రజాభిప్రాయాలు కోరుతూ ప్రకటన ఇవ్వాలని, ప్రజల అభిప్రాయం ప్రకారం డెసిషన్ తీసుకోవాలి క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. హోటల్స్ నిర్వహణ, మానసిక వికలాంగుల చికిత్సాలయ ఏర్పాటు చేయాలంటూ వచ్చిన ప్రతిపాదనలు, సలహాలను



మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తోందట. అయితే ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే రుషికొండ భవనాలపై ఓ నిర్ణయానికి రావాలని భావిస్తున్నారట.రుషికొండ భవనాలను విషయంలో కూటమి టార్గెట్‌గా వైసీపీ. జగన్ ఫ్యామిలీ సాగర తీరంలో సేద తీరేందుకు..అద్భుతమైన ప్యాలెస్ కట్టారని ముందు నుంచి ఆరోపిస్తూ వస్తోంది కూటమి. అందులో బాత్ టబ్‌లు, లైటింగ్ అరేంజ్‌మెంట్స్..సీ వ్యూ..అంతా జగన్ ఇష్ట ప్రకారం..అతని కుటుంబ సౌఖ్యం కోసం నిర్మించారని విమర్శిస్తున్నారు. ఈ అలిగేషన్స్‌ను తిప్పికొట్టడంతో వైసీపీ ఇప్పటికీ ఫెయిల్ అవుతూ వస్తూనే ఉంది. ఈ క్రమంలో అదే రుషికొండ భవనాలను అస్త్రంగా చేసుకుని జగన్‌ను, వైసీపీని సందర్భం దొరికినప్పుడల్లా ర్యాగింగ్ చేస్తున్నాయి కూటమి పార్టీలు. పైగా మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న ప్రతిపాదనను తెరమీదకు తెచ్చి ఇండైరెక్టుగా జగన్‌ను టార్గెట్ చేస్తోంది. వైసీపీ హయాంలో తుగ్లక్ పాలన జరిగిందని..టీడీపీ, బీజేపీ, జనసేన మొదటి నుంచి విమర్శిస్తూ వస్తున్నాయ్. కానీ ఇది రాజకీయ విమర్శగానే భావించారు జనం. కానీ ఇప్పుడు రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న టాక్‌తో..మళ్లీ జగన్‌ను ర్యాగింగ్ చేస్తోంది కూటమి. రుషికొండ భవనాలపై ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండబోతుందో..వైసీపీ రియాక్షన్ ఏంటో చూడాలి మరి.

# పవన్...స్వపక్షంలో విపక్షం..!

కాకినాడ, అక్టోబరు 16: పవన్ కల్యాణ్.. హీరోగా..ఓ పొలిటీషియన్‌గా ఈపేరే ఓ బ్రాండ్. పార్టీ పెట్టి పదేళ్లు పోరాడిన పవన్..అప్పట్లో వైసీపీ ప్రభుత్వ తీరుపై ఓ రేంజ్‌లో మండిపడేవారు. ఎప్పటికప్పుడు సమస్యలను ఎక్స్‌పోజ్ చేస్తూ..ప్రశ్నించే గళంగా ప్రజల మన్ననలను పొందారు పవర్ స్టార్. ఇప్పుడాయన ఫ్యూర్ పొలిటిషయన్. అయినా సరే తానేం మారలేదంటున్నారు పవన్. ఎప్పుడూ ప్రజల పక్షామే..జనం సమస్యే తన ఎజెండా అన్నట్లుగా కూటమి ప్రభుత్వంలో అపోజిషన్ పాత్ర పోషిస్తున్నారుఏ చిన్న అంశమైన విపక్ష వైసీపీ కంటే పవన్ స్పందిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి హోదాలో ఎక్కడికి వెళ్లినా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పవన్..వాటి పరిష్కారంపై స్పెషల్ కాన్సంట్రేషన్ పెడుతున్నారు. లేటెస్ట్‌గా కాకినాడ జిల్లాలో సముద్ర కాలుష్యంపై క్షేత్రస్థాయి పర్యటన చేసిన పవన్..పీసీబీ అధికారులతో సమీక్షించి కాలుష్యం నివారణకు పకడ్బందీ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు టైమ్ బాండ్ ఫిక్స్ చేసుకున్నారు. సమస్యలను పరిష్కరించలేని నాడు రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చకు దారి తీశారు. ఇక మంత్రివర్గ సమావేశంలో లులు గ్రూప్ విషయంలో ఏకంగా ప్రశ్నల వర్షమే కురిపించారు పవన్. లులు గ్రూప్ పెట్టే కండిషన్లతో ఏపీకి వచ్చే పెట్టుబడులు ఎన్ని.? ఇచ్చే ఉపాధి ఎంత అనే అంశాలపై ఆయన అధికారులను ప్రశ్నిలు వేస్తూ ఉక్కిరి బిక్కిరి చేసేశారట. ఎంతో విలువైన భూముల ఇస్తే ఆ పరిశ్రమలు ద్వారా స్థానికులకు వచ్చే లబ్ధి ఎంత అనేదానిపై పవన్ వాయిస్ రేజ్ చేశారట. ఇక ఉచిత పథకాలు ఎవరికి.? ఎందుకు? అనే కోణంలో పవన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఏపీలో యువత ఉచితాలు, సంక్షేమ పథకాలు అడగడం లేదు..25 సంవత్సరాలభవితను కోరుకుంటున్నారని పవన్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అయితే రాష్ట్ర సర్కారులో కీలక భాగస్వామిగా ఉన్న పవన్..ఉచిత పథకాలు ఎవరూ కోరుకోవడం లేదని చెప్పడం విమర్శలకు దారితీసింది. అయితే తన అభిప్రాయాన్ని ఓపెన్‌గా చెప్పేయడం పవన్ నైజం. అధికారంలోకి వచ్చిన కొత్తలో కాకినాడ రేషన్ బియ్యం ఇష్యూలో సీజ్ ది షిప్ అని



అందరి దృష్టిని ఆకర్షించారు.పవన్ వ్యాఖ్యలు కూటమిలో అసంతృప్తి రాగం అన్నట్లుగానే బయటికి కనిపిస్తున్నాయి.

కానీ పవన్ కల్యాణ్ రూటెప్పుడు సెపరేటు. ఆయనకు వామపక్ష భావజాలం అంటే ఇష్టం. చేగువేరా సిద్ధాంతాలను తన ప్రసంగాల్లో ప్రస్తావిస్తూ..నిత్యం ప్రశ్నించే గళంగా ఉండేందుకు ఇష్టం పడతారు. ఇప్పుడు అధికారంలో ఉన్నా..కొన్ని విషయాల్లో ప్రజా కోణంలో.. ఓపెన్‌గానే తన అభిప్రాయాన్ని చెప్పేస్తున్నారు. సేనాని కామెంట్స్‌ను వైసీపీఅస్త్రంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోంది. అధికారంలో ఉండి..పైగా కూటమిలో భాగస్వామిగా కొనసాగుతూ..పవన్ ఫ్యూచర్ బేస్డ్‌గానే వాయిస్ రేజ్ చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రేపటి రోజున ఏదైనా ఇష్యూపై చర్చ జరిగినప్పుడు తాను అప్పుడే వ్యతిరేకించానని చెప్పుకునేందు కు..పైగా ప్రభుత్వంలో ఉన్నా తాను మౌనంగా లేనని చెప్పేందుకే ఎప్పటికప్పుడు తన ఒపీనియస్ వ్యక్తం చేస్తున్నారట. ప్రభుత్వాన్ని మేలుకొలిపేలా..పవన్ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారనే చర్చకు జరుగుతోంది. ప్రభుత్వం తరపున బాధ్యతాయుతమైన నాయకుడిగా.. డిప్యూటీ సీఎం హోదాలోనే రెస్పాండ్ అవుతున్నారే తప్ప..కూటమిలో అసంతృప్తి అనో..మరో రకంగానే డైవర్ట్ చేయాల్సిన అవసరం లేదంటున్నాయి జనసేన వర్గాలు. ఏదేమైనా పవన్ ప్రశ్నించే గళంగానే ఉంటుండటం ఆసక్తిరేపుతోంది.

# వైసీపీకి ఏమైంది..?



విజయవాడ, అక్టోబరు 16 : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసలు ఏం జరుగుతోంది? ఆ పార్టీ గత వైభవం దిశగా అడుగులు వేసే పరిస్థితి ఉందా? 2029 ఎన్నికల్లో సత్తా చాటే పరిస్థితి ఉందా? అసలు ఆ పార్టీలో ఏం జరుగుతోంది? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. 2014 ఎన్నికల్లో ఆపార్టీ ప్రతిపక్షానికి పరిమితం అయింది. కానీ అనతి కాలంలోనే అధికార టిడిపికి చుక్కలు చూపించింది. కానీ ఇప్పుడు ఎందుకు ఆ పరిస్థితి లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విఫలమైందా? లేకుంటే టీడీపీ కూటమి ప్రభుత్వం గుణపాఠం నేర్చుకుందా? దీనిపై బలమైన చర్చ నడుస్తోంది. అయితే అప్పటికి ఇప్పటికీ కేంద్రం వైఖరి మారింది. అదే తెలుగుదేశం కూటమికి ప్లస్సు అయ్యింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనస్ గా పరిణమించింది. 2014లో ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉంది తెలుగుదేశం పార్టీ. అంతకుముందు బిజెపి వాజ్పేయి నేతృత్వంలో ఉండేది. ఆ తరువాత స్థానం లాల్ కృష్ణ అద్వానీ అలియాస్ ఎల్కే అద్వానీ ఉండేది. అప్పటికే చంద్రబాబు చతురత పనిచేసేది. మిగతా నేతలతో పోల్చుకుంటే చంద్రబాబు సీనియర్ కూడా. వయసు రీత్యా అటల్ బిహారీ వాజ్పేయి సీనియర్ కానీ.. క్షేత్రస్థాయిలోకి వచ్చేసరికి చంద్రబాబు అప్పటికే తనకు తాను నిరూపించుకున్నారు. ముఖ్యంగా నందమూరి తారక రామారావును అధికారానికి దూరం చేసి తాను సొంతం చేసుకున్నారు. అంతటి ప్రతికూల పరిస్థితుల్లో సైతం 1999 ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో గెలిచారు. అందుకే చంద్రబాబుకు వాజ్పేయితో పాటు ఎల్కే అద్వానీ ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. కానీ 2014లో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మరోసారి ఎన్డీఏకు దగ్గరయింది కానీ.. మునుపటి బిజెపి పెద్దల మాదిరిగా చంద్రబాబును నమ్మే స్థితి లేదు. దాని పర్యవసానం అనుభవించారు చంద్రబాబు. దాని నుంచి గుణపాఠాలు నేర్చుకుని 2024 ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డి బిజెపిని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు చంద్రబాబు. అలా మూడు పార్టీల కలయికతో అద్భుత విజయం సొంతం చేసుకున్నారు.అయితే గత పరిస్థితుల దృష్ట్యా పవన్ కళ్యాణ్ బలమైన మద్దతుదారుడుగా మార్చుకున్నారు చంద్రబాబు. తద్వారా భారతీయ జనతా పార్టీని సైతం తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఎందుకంటే ఒక జాతీయ పార్టీగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన పార్టీకి ప్రజా వ్యతిరేకత అనేది సర్వసాధారణం. అదే సమయంలో మిత్రుల ద్వారా బలపడాలన్నది బిజెపి వ్యూహం. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో పరిమితంగా ఉంది మిత్రపక్షాల పాత్ర. అదే సమయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా పక్షం పెద్ద ప్రాంతీయ పార్టీలతో బలంగా ఉంది. అదే ఎన్డీఏ విషయంలో బిజెపి తర్వాత పెద్ద పార్టీగా టిడిపి ఉంది. అటు తరువాత నితీష్ నేతృత్వంలోని జెడియు, అకాలి దళ్, ఆపై దేవేగౌడ జెడిఎస్ ఉంది. అయితే ఉన్నంతలో తెలుగుదేశం పార్టీ సీనియర్. ఆపై చంద్రబాబు జాతీయస్థాయిలో మంచి నాయకుడు. అందుకే ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీకి భారతీయ జనతా పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. అయితే బిజెపికి సిద్ధాంతపరంగా వ్యతిరేక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్. ఆ పార్టీ పరోక్ష మద్దతు కే తప్ప.. ప్రత్యక్షంగా ఇచ్చే మద్దతుకు ప్రజలు హర్షించరు. ఆ విషయం బిజెపికి తెలుసు. అందుకే ఆ పార్టీని దూరంగా పెడుతోంది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి. కానీ జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత అవసరాల దృష్ట్యా భారతీయ జనతా పార్టీతో మమేకం అయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అది పొలిటికల్‌గా చాలా డ్యామేజ్ చేస్తోంది. 2014లో బలమైన ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ ఉంది. 2019లో ఏకపక్షంగా అధికారాన్ని సొంతం చేసుకుంది. 2024లో డిజాస్టర్ ఫలితాలను చవిచూసింది. అయినా సరే ఆ పార్టీ ఎందుకో ఇంకా బీజేపీ అంటూ జపం చేస్తోంది. అది ఎంత మాత్రం నష్టం తప్ప లాభం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదు.

# పరకాల లక్ష్యం ఏమిటీ..!

విజయవాడ,అక్టోబరు16: ఒకప్పుడు చంద్రబాబుకు అత్యంత నమ్మకమైన మిత్రుడిగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగిస్తున్నాయి. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పరకాల ప్రభాకర్ చంద్రబాబు ప్రభుత్వంలో కీలకంగానే ఉన్నారు. సలహాదారుగా పనిచేశారు. తర్వాత ఆయన ఇకరాజకీయా లకు దూరమయ్యారు. కేవలం అప్పుడప్పుడు విశ్లేషణలు మాత్రమే చేస్తున్నారు. పరకాల ప్రభాకర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భర్త. హైదరాబాద్ లో ఉన్న పరకాల ప్రభాకర్ ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అదీ గత ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లను ఆయన ఎత్తిచూపారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో దేశంలో ఐదు కోట్ల ఓట్లు అదనంగా లెక్కింపులో రావడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా 174 నియోజకవర్గాల్లో ఓట్ల శాతం పోల్ అయిన దానికంటే పెరిగితే మిగిలిన చోట్ల ఓట్ల శాతం తగ్గిందంటూ పరకాల అన్నారు. గత ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా పోలయిన ఓట్ల కటే ఐదు కోట్ల ఓట్లు లెక్కింపులో అదనంగా వచ్చాయని ఆయన చెప్పడం మాట అటుంచితే ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల విషయాలను కూడా ప్రస్తావించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో 49 లక్షల ఓట్లు అదనంగా కౌంటింగ్ లోకి రావడాన్ని పరకాల ప్రభాకర్ చెప్పడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అందుకే గెలిచే వాళ్లు ఓడిపోయారు..

ఓడిపోయే వాళ్లు గెలిచారంటూ కామెంట్స్ చేశారు. గత ఎన్నికల్లో వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయి. కూటమిలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేనలకు అధికారం దక్కింది. ఈవీఎంలో జరిగిన లోపాల వల్లనే తమకు అన్యాయం జరిగిందంటూ ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ పదే పదే ఆరోపణలు చేస్తుంది. ఒంగోలులో పోటీ చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం న్యాయస్థానాన్ని ఆశ్రయించి తిరిగి లెక్కించాలని కోరారు. వైసీపీ నేతలకు కేవలం పదకొండు సీట్లకు మాత్రమే పరిమితం కావడంతో వారు విమర్శలకు దిగారు. ఇప్పుడు చంద్రబాబుకు ఒకనాడు సన్నిహితంగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలతో మరోసారి ఈ విషయం టాపిక్ గా మారింది. పరకాల ప్రభాకర్ వద్ద ఏ ఆధారాలు న్నాయన్నది మాత్రం ఆయన స్పష్టంగా చెప్పకపోవడం విశేషం. ఫలితాలు తారుమారు కావడానికి అధిక ఓట్లు పోలవ్వడమే కారణమని పరకాల వ్యాఖ్యలలో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది.

# ఘనంగా ఛెఫ్ డే వేడుకలు...

హైదరాబాద్ : ఆరోగ్యకరమైన ఆహారము చాలా అవసరమని తెలంగాణ ప్రభుత్వ మాజీ కార్యదర్శి రాజా సదరం అన్నారు. ఆహారం అనేది నిత్య జీవితంలో ఒక భాగం అని.... ఆహారంపై పిల్లలకు అవగాహన కల్పించడం శుభపరిణామం అన్నారు. హైదరాబాద్ బేగంపేట లోని కలినారి అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ చెఫ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాజా సదరం, కలినారి ఆఫ్ ఇండియా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అక్షయ కులకర్ణి, కలినారి అకాడమీ ఆఫ్ ఇండియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ...

ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించడంతోపాటు రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రతి ఏడాది అక్టోబర్ 20 న ఇంటర్నేషనల్ చెఫ్ డే నిర్వహిస్తున్నారు ప్రతి సంవత్సరం ఒక్కొక్క థీమ్ తో నిర్వహిస్తారు. ఏడాది ఫుడ్ ఎక్స్ ఫ్లోర్‌థీమ్ పేరుతో నిర్వహిస్తున్నట్లు కలినారి అకాడమీ అకాడమీ ఆఫ్ ఇండియా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అక్షయ కులకర్ణి తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారం

ఏ విధంగా తయారు చేసుకోవాలి.... ఎలాంటి ఆహారం ఆరోగ్యం ఇస్తుంది అనే విషయాలను పిల్లలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యకరమైన ఆహారం ఎలా తయారు చేసుకోవాలో.. పిల్లలకు తయారీ చేసి చూపించినట్లు ఆయన చెప్పారు. మరి ముఖ్యంగా మంచి ఆరోగ్యం ఉండాలంటే మిల్లెట్స్ ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు.

# మహిళా కోచ్ లో మగాళ్ళను ఎలా అనుమతిస్తారు..?

## - రైలు ప్రయాణీకురాలిపై అత్యాచార ఘటన బాధాకరం
## - గుంటూరు-పెదకూరపాడు స్టేషన్ల మధ్య ఘటనపై స్పందించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ..



అమరావతి,అక్టోబరు16: రైళ్ళల్లో మహిళలకు కేటాయించిన కోచ్ లలో మగాళ్ళను ఎలాఅనుతిస్తారని ఏపీ మహిళా కమిషన్ డాక్టర్ రాయపాటి శైలజ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సంత్రగాచి స్పెషల్ రైలులో ప్రయాణిస్తున్న మహిళా ప్యాసింజర్ పై గుంటూరు, పెదకూరపాడు రైల్వే స్టేషన్ల మధ్య జరిగిన అత్యాచార ఘటనపై బుధవారం ఆమె స్పందించారు. ఘటనచాలా బాధాకరమన్నారు. ఈమేరకుఘటన పూర్వాపరాలను గుంటూరు ఆర్పీఎఫ్ అధికారులతో మాట్లాడి చర్యలని మిత్తం మహిళా కమిషన్ అధికారులను ఆమె ఆదేశించారు. దీంతో కార్యాలయ అధికారులు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ తో ఫోన్ లో సంప్రదించగా.. ఓ మహిళ రాజమహేంద్రవరంలో సంత్రగచి ప్రత్యేక ఎక్స్ప్రెస్ ట్రైన్లో చెర్లపల్లి దాకా ప్రయాణించడానికి ఎక్కగా.. ట్రైన్ గుంటూరు స్టేషన్లో ఆగిన సమయంలో, 40సంవత్సరాల వయస్సున్న గుర్తు తెలియని వ్యక్తి మహిళా కోచ్లోకి ప్రవేశించాడని.. ఆగంతకుడు మహిళను కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు అందిందన్నారు. బాధితురాలి వద్దనున్న నగదు (రూ.5600) మరియు మొబైల్ ను దోచుకున్నట్లు ..పెదకూ రపాడు స్టేషన్ దగ్గర రైలులోంచి దూకి పరారైనట్లు బాధితురాలు ఫిర్యాదిచ్చినట్లు చెప్పారు. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేసి, కేసును నడికుడి పోలీస్ స్టేషన్కు బదిలీ చేసినట్లు తెలిపారు.

నిందితుడిని పట్టుకోవడానికి పోలీసు బృందాలు దర్యాప్తు చేపట్టాయని.. బాధితురాలు చెబుతున్న ప్రకారం గుంటూరు, పెదకూరపాడు రైల్వేస్టేషన్ ల మధ్య మొబైల్ ట్రాక్ లోకేషన్లు, సీసీ ఫుటేజీలు, ఇతర సాంకేతికత ద్వారా నిందితుడ్ని పట్టుకునేందుకు చర్యలు చేపట్టామని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులు చెప్పారు.

**డీఆర్ఎం, ఆర్పీఎఫ్ ఎస్పీలకు లేఖలు:**

తక్షణమే ఈ కేసుపై వేగవంతమైన దర్యాప్తును ప్రారంభించి నేరస్తుడిని అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులను కోరారు. ఈమేరకు గుంటూరు రైల్వేస్టేషన్ డివిజనల్ మేనేజర్ (డీఆర్ఎం)కు, విజయవాడ రైల్వే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (ఎస్పీ), డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే సెక్యూరిటీ ఫోర్స్, గుంటూరు వారికి మహిళా కమిషన్ ద్వారా బుధవారం లేఖలు పంపారు.

మహిళా ప్రయాణికుల భద్రతను నిర్ధారించే చర్యలు వేగవంతం చేయాలన్నారు. మహిళా కంపార్ట్మెంట్లో మహిళా కానిస్టేబుళ్లను డ్యూటీకి నియమించాల ని,మహిళల కోచ్ లలో ప్రయాణించడానికి ప్రయత్నించకుండా పురుషులను నిరోధించడానికి ఆర్పీఎఫ్ క్రమం తప్పకుండా డ్రైవ్లను నిర్వహించాలని కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కోరారు. రైళ్లలో ప్రయా ణీకులకు సంబంధించిన భద్రతా లోపాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి చర్యలు చేపట్టాలన్నారు. ఒంటరి మహిళా ప్రయాణీకుల భద్రతపై మరింత నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. సంత్రగాచి స్పెషల్ ఎక్స్ప్రెస్ లో జరిగిన ఘటనపై పూర్తి దర్యాప్తు అనంతరం కమిషన్ కు నివేదిక పంపాలని లేఖలో ఆమె కోరారు.

# మల్లోజుల ఆయుధం ఎందుకు వదిలారు..?

ముంబై, అక్టోబరు 16 : మావోయిస్టు విప్లవోద్యమ చరిత్రలో దాదాపుగా ఒక శకం ముగిసినట్టే. మావోయిస్టు దళంలో కీలక నాయకుడిగా పని చేసిన మల్లోజుల వేణుగోపాల్ రావు ఆయుధాన్ని పక్కన పెట్టారు. ఇన్ని రోజులపాటు అడవిలో అన్నగా వెలుగొంది న అతడు ఇకపై జనజీవన స్రవంతిలో కనిపించబోతున్నాడు. దశాబ్దాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్ గఢ్, బీహార్ రాష్ట్రాలలోని అటవీ ప్రాంతాలలో తలదాచుకుని.. సమాంతర ప్రభుత్వాలు నిర్వహించిన అతడు.. ఇకపై సెలవంటూ ఆయుధాన్ని వదిలిపెట్టాడు. ఉద్యమం ఎక్కడుందో.. అక్కడే నీ కూడు ఉందని నినాదాలు చేసిన అతడు.. ఇప్పుడు జనజీవన స్రవంతిలో కలిసిపోయాడు. మల్లోజుల వేణుగోపాలరావు దాదాపు 40 సంవత్సరాలపాటు పోరాటం చేశాడు. దట్టమైన అడవులను కేంద్రంగా చేసుకొని ఉద్యమాలు చేశాడు. ఎన్నో హింసాత్మక ఘటనలలో పాలుపంచుకున్నాడు. సాధారణ మావోయిస్టుగా దళంలోకి ప్రవేశించిన అతడు దినదిన ప్రవర్తమానంగా ఎదిగాడు. ఏకంగా కేంద్ర కమిటీ ని శాసించే స్థాయికి ఎదిగాడు. 1981లో అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన అతడు ఏటూరు నాగారం దళసభ్యుడిగా ఆయుధాన్ని చేత పట్టుకున్నాడు. పార్టీలో అంతకంతకు విరిగిపోయాడు. 1983లో డికేస్ జడ్పీ సభ్యుడిగా.. 1995లో కేంద్ర కమిటీ సభ్యుడిగా.. 2005లో పొలిటి బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యాడు. గడచిన నాలుగు దశాబ్దల కాలంలో ఎన్నో హింసాత్మక ఘటనలలో పాలుపంచుకున్నాడు.. రాష్ట్ర పోలీసులకు, కేంద్ర దళాలకు కొరకరాని కొయ్యగా మారిపోయాడు. ఇటీవల కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఇందులో భాగంగా ఎంతోమంది మావోయిస్టులను అంతం చేసింది. దట్టమైన అడవులలో మావోయిస్టుల ఆనవాళ్లు లేకుండా చేస్తోంది. మావోయిస్టులకు పట్టు ఉన్న ప్రాంతాలలో కేంద్ర బలగాలు విస్తృతంగా దాడులు చేస్తున్న నేపథ్యంలో వారికి ఆవాసం అనేది లేకుండా పోయింది. దీంతో మావోయిస్టులు తుపాకులను పక్కన పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ఇటీవల హిడ్మా పేరుతో ఒక లేఖ విడుదలైంది. తుపాకులను వదిలిపెడతామని ఆ లేఖలో హిడ్మా పేర్కొన్నాడు. దీనిపై మావోయిస్టులలో భిన్న స్వరాలు వినిపించాయి. మావోయిస్టు సానుభూతిపరులు కూడా హిడ్మా లేఖను తప్పు పట్టారు. దీంతో మావోయిస్టులు తుపాకులను పక్కన పెట్టడం సాధ్యం కాదని అర్థమయిపోయింది. ఈ నేపథ్యంలోనే వేణుగోపాల్ రావు 60 మంది దళసభ్యులతో లొంగిపోతున్నట్టు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. . మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో వేణుగోపాలరావు తన 60 మంది దళ సభ్యులతో కలిసి లొంగి పోయారు. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నట్టు ప్రకటించారు. దీంతో మావోయిస్టు ఉద్యమానికి ఎదురు దెబ్బ తగిలినట్టు అయింది. ఈ క్రమంలోనే మావోయిస్టులు ఇకపై జనజీవన స్రవంతిలో కలుస్తారని తెలుస్తోంది. కేంద్రం కూడా మావోయిస్టులతో శాంతి చర్చల ప్రసక్తి లేదని స్పష్టం చేసింది. అటు కేంద్ర బలగాలు ముప్పేట దాడి చేస్తున్న నేపథ్యంలో ఊపిరి ఆడని పరిస్థితి మావోయిస్టులకు ఏర్పడింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో మావోయిస్టులు తుపాకులను పక్కన పెడుతున్నారు. వేణుగోపాలరావు జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత.. ప్రజా సమస్యల పరిష్కారానికి వేరే విధమైన ఉద్యమాలను చేపడతామని పేర్కొన్నారు. కాకపోతే అది శాంతియుత విధానంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రశాంత్ కిశోర్ అస్త్ర సన్యాసం...

పాట్నా అక్టోబరు 16: ప్రశాంత్ కిశోర్.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమైన పేరే.. ముద్దుగా పీకేగా పిలుచుకునే ఇతను మాజీ ఎన్నికల స్ట్రాటజిస్టు. 2014లో కేంద్రంలో బీజేపీ గెలవడానికి, తెలంగాణలో బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ గెలవడానికి పనిచేశారు. 2019లో ఆంధ్రప్రదేశ్లో వైసీపీని గెలిపించారు.

అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల తరఫున పనిచేశారు. అయితే ఇప్పుడు బిహార్లో సొంత పార్టీ పెట్టారు. జన్‌సురాజ్ పార్టీ పేరుతో మూడేళ్ల క్రితమే పార్టీని ప్రారం భించారు. అయితే ఎన్నికల వ్యూహకర్త అయిన పీకే.. బిహార్లో ఇప్పుడు తన పార్టీ గెలుపును మాత్రం అంచనా వేయలేక పోతున్నారు. ఒంటరిగా అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగిన పీకే.. తాను మాత్రం ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించారు.

ప్రశాంత్ కిశోర్ రాఘోపూర్, కర్గాహర్ నియోజకవర్గాల్లో ఏదో ఒకస్థానం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. కానీ ఆయా స్థానాల్లో చంచల్ సింగ్, రితేష్ రంజన్ పాండేను జన్ సురాజ్ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించారు. దీంతో ఆయన పోటీ చేయరని స్పష్టమైంది. దగ్గుబాటి, ప్రసారం వంటి ప్రముఖ ప్రభుత్వ విద్యార్థులు, కార్యకర్తల ఆధారంగా తిరువనంతపురంను బలపరిచేందుకు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నిస్తుండడం రాజకీయ వ్యూహం యొక్క కీలకమయిన అంశమని అభిప్రాయ వ్యతిరేకులు పేర్కొంటున్నా రు. ఎన్డీయే కూటమి ఈ ఎన్నికల్లో ఘోరమైన ఓటమి భవిష్యత్తును ఎదుర్కోవాల్సి ఉందన్న ధీమా ఆయన వ్యక్తం




చేశారు. జన్ సురాజ్ పార్టీ ప్రధాన లక్ష్యం ఆరు రాష్ట్రాల్లో 150 స్థానాలకు పైగా సాధించడం. ఒక సీటు కూడా తగ్గితే విజయం లేనిట్టేనని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమూహాల ప్రతినిధిత్వానికి ప్రాధాన్యత కల్పించారు, అందులో అతి పిన్న వర్గాలు, మైనారిటీలు, యువత ప్రాముఖ్యత పొందాయి. ప్రశాంత్ కిశోర్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూనే నాయకత్వంలో వ్యూహాత్మక మార్గదర్శకుడిగా వ్యవహరిస్తామని తెలుస్తోంది. ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనకపోయినా, జన్ సురాజ్ పార్టీని బలపరచడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ స్థితిగతులు బిహార్ రాజకీయ వేదికపై జన సురాజ్ పార్టీకి కొత్త మైలురాయిగా నిలుస్తాయి.

# పాకిస్తాన్ కు ఓ వైపు.. అమెరికా..మరో వైపు చైనా



హైదరాబాద్,అక్టోబరు 16 : యుద్ధం జరిగిన ప్రతీసారి భారత్ చేతిలో చావుదెబ్బతింటోంది మన దాయాది దేశం. యుద్ధంలోనే కాదు క్రికెట్ లోనూ అదే పరిస్థితి. వాపును చూపుకుని బలుపుగా భావిస్తూ భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతుంది.. దెబ్బ కొట్టగానే కాళ్ల బేరానికి వస్తోంది. ఇటీవల ఆపరేషన్ సిందూర్ దెబ్బకు ఎయిర్ బేస్‌లకు ప్యాచ్ వర్క్ చేసుకుంటున్న పాకిస్తాన్‌కు ట్రంప్ అండగా నిలిచారు. మొన్నటి వరకు చైనా అండ చూసుకుని ఎగిరెగిరి పడిన పాకిస్తాన్.. ఇప్పుడు అమెరికా అండతో భారత్‌పై రివేంజ్ తీసుకోవాలని భావిస్తోంది. పాకిస్తాన్ ఇప్పటివరకు చైనా మద్దతుతో నిలబడింది. అయితే 2025లో, పాక్ కొత్త వ్యూహంగా అమెరికా చేతితో డీల్ చేసేందుకు యత్నిస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీన్ని సుదీర్ఘ కాలంగా మాదిరిగా భావించి, అమెరికా కూడా పాకిస్థాన్ వ్యూహాల్లో మరింత పలకరించటం కనిపిస్తోంది. అయితే,అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ మామూలోడు కాదని, అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తి కాబట్టి, పాక్ మరోసారి తప్పుకోకపోతుందని భావిస్తున్నారు. పాక్ చైనాతో కూడిన ఒప్పందాలు, ఆర్థిక సహకారాలు పెద్ద మొత్తంలో ఉన్నా, పాకిస్తాన్ అంతర్గతంగా సవాళ్లు ఎదుర్కొంటుంది. పెరిగిన అప్పులు, రాజకీయ అస్థిరతలు తలనొప్పులుగా మారాయి. అందువల్ల, పాక్ అల్టర్నేటివ్ మద్దతుల కోసం అమెరికాను కోరుతోంది. అయితే, అమెరికా?పాక్ డీల్ లో అమెరికా దృష్టి మరింత కఠినపడి, పాక్ ప్రవర్తనపై కట్టుదిట్టం పెరిగే అవకాశాలు ఉన్నాయి, అంటే పాక్ ఈసారి మరల పొరపాటు చేయటం దీర్ఘకాలంలో దుష్పరిణా మాలు కలుగజేయవచ్చు. పాకిస్తాన్ వ్యూహాలు భారత భద్రతా విశ్లేషకులకు పెద్ద సవాలు. ప్రస్తుతం, పాక్?చైనా సంబంధాల మధ్య తాత్కాలిక మార్పులు వస్తున్నప్పటికీ, ఇండియా కీలక కారణంగా మిగిలి ఉంటుందని అంచనా. భారతం తన భద్రతా పథకాలను మరింత గట్టి చేస్తూ, అంతర్జాతీయ మైదానంలో కొత్త చట్టాలు, దృఢత చూపించాల్సి ఉంటుంది. ట్రంప్ మాదిరి కట్టుదిట్ట నేత నేతృత్వం కారణంగా, అమెరికా భారత్ ఇతర మైత్రి సంబంధాలు పాకిస్తాన్ వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కీలకం అవుతాయి. పాక్?భారత్ మధ్య భవిష్యత్ గణనీయమైన మార్పులు చూస్తామని సూచిస్తున్నారు. పాక్ ఇప్పుడు అమెరికా చేతితో ప్రయోగాలు చేస్తుండగా, భారత్ దీన్ని గమనించి సహజ ప్రతిస్పందన చర్యలను పలు మెలకువలతో చేర్పించాల్సి వస్తుంది.

# అధిష్టానాన్ని లైట్ తీసుకుంటున్న నేతలు..!



హైదరాబాద్, అక్టోబరు 16 : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి పదేళ్ల తర్వాత వచ్చింది. అయితే అధికారాన్ని నిలబెట్టుకోవాల్సిన నేతలు వీధిన పడుతున్నారు. చిల్లర గొడవలకు దిగుతున్నారు. అయితే పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ ను అధినాయకత్వం నియమించినప్పటికీ నేతల్లో మాత్రం మార్పు కనిపించడం లేదని పిస్తుంది. గతంలో ఉన్న ఇన్ ఛార్జిగా ఉన్న దీపాదాస్ మున్షీని తొలగించిన పార్టీ నాయకత్వం గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉండే మీనాక్షి నటరాజన్ ను ఇన్ ఛార్జిగా నియమించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన మంత్రులే గొడవ పడుతుండటం కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను అయోమయానికి గురి చేసిం.. దీంతో మీనాక్షి నటరాజన్ కు కూడా నేతలు వెరవకుండా తమకు తోచినట్లే వ్యవహరిస్తున్నారంటున్నా రు. నేతల్లో సఖ్యత కొరవడింది. ప్రభుత్వంలో మంత్రుల మధ్య కూడా సమన్వయం కనిపించడం లేదు. చిన్న చిన్న వాటికి వారు గొడవలకు దిగుతున్నారు. మీడియాకు ఎక్కుతున్నారు. మంత్రుల తీరుపై పార్టీ నాయకత్వం ఆగ్రహంగా ఉందని అంటున్నా మీనాక్షి నటరాజన్ మాత్రం ఎలాంటి నష్టనివారణ చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినపిస్తున్నాయి. ఒకవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరిగే అవకాశముండటంతో వరసగా మంత్రులు గొడవలకు దిగడం పార్టీ శ్రేణులకు మింగుడు పడటం లేదు... మీనాక్షి నటరాజన్ రాహుల్ కోటరీలో కీలకమైన నేత కావడంతో ఆమె పార్టీని సెట్ చేశారని అనుకున్నారు. ఆమె సాదాసీదాగానే ఉంటున్నారు. జీవనశైలి ఇక్కడ ముఖ్యం కాదు. పార్టీని గాడిలో పెట్టడం ముఖ్యమన్నది మీనాక్షి నటరాజన్ మర్చిపోతు న్నారన్నకామెంట్స్ వినపడుతున్నాయి. మీనాక్షి నటరాజన్ మధ్యప్రదేశ్ లో బయోకెమిస్ట్రీలో పీజీ చేశారు. ఇండోర్ లో చదువుకుంటూనే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాహుల్ గాంధీ సింప్లిసిటీని చూసి ఆమె కూడా అదే పార్టీని ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ విభాగమైన ఎన్.ఎస్.యూ.ఐ లో పనిచేశారు. తర్వాత 2008లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2009 ఎన్నికల్లో మందసౌర్ నుంచి పోటీ చేసి మీనాక్షి నటరాజన్ విజయం సాధించారు. గతంలో 2024, 2019 ఎన్నికల్లో ఓటమి పాలయి 2024 లో విజయం సాధించి ఎంపీగా ఎన్నికయ్యారు. రాహుల్ టీం లో ఒక సభ్యురాలిగా చేరారు. రాహుల్ గాంధీకి నమ్మకమైన నేతగా పేరుపొందారు. అయినా సరే నేతలు మాత్రం ఎటువంటి జంకు లేకుండా పార్టీ పరువును వీధికెక్కిస్తున్నారు. మంత్రులే కాదు ఎమ్మెల్యేలు కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసి పార్టీని ఇరకాటంలోకి నెడుతున్నారు. మీనాక్షి నటరాజన్ నేరుగా ఇక్కడి విషయాలను రాహుల్ గాంధీకి చేరవేసే చొరవ ఉన్నప్పటికీ ఆమె ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజుకో రగడ పార్టీని ప్రజల్లో నవ్వుల పాలు చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేళ్ల పాటు అధికారంలో కాంగ్రెస్ ఉంటుందని చెబుతున్నప్పటికీ పార్టీ నేతలు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.

**కోమటిరెడ్డి సైతం..** కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఎక్సైజ్ పాలసీని సమీక్షించాలని కోమటిరెడ్డి కోరారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుకునేలాలిక్కర్ సిండికేట్లు వ్యవహరిస్తున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం వేళ మద్యం దుకాణాలు తెరిచి ఉండటంతో పగలు, రాత్రనక మద్యం తాగుతూ ఆర్థికంగా కుటుంబాలు నలిగిపోతున్నా యని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అందుకే సాయంత్రం వేళల్లో మాత్రమే మద్యం షాపులు తెరిచేలా ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని మార్చాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలో మాత్రం తాను ఊరిలో వైన్ షాపునకు అనుమతిచ్చే ప్రసక్తి లేదని తెలిపారు. ఊరి బయట వైన్ షాపులు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అటు అక్క, ఇటు తమ్ముడు..!

## ఓటర్లు ఆ గట్టునుంటారా? ఈ గట్టునుంటారా?

హైదరాబాద్, అక్టోబరు 16 : అప్పుడు జూబ్లీహిల్స్ బస్తీలు ఖైరతాబాద్ సెగ్మెంట్లోనే ఉండేవి. ఆ ఏరియాల్లో పీజేఆర్‌కు మంచి పట్టు ఉండేది. ఇప్పటికీ జూబ్లీహిల్స్‌లో పీజేఆర్‌కు పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత పోటీ చేస్తుండగా.. వారిద్దరికి మద్దతుగా ఆ అక్కా తమ్ముడు అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నారు. వాళ్లే ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, దివంగత నేత పీ జనార్ధన్‌రెడ్డి కూతురు విజయారెడ్డి, తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి. ప్రస్తుతం విజయారెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీలో ఉండగా.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో విష్ణువర్ధన్ రెడ్డి కొనసాగుతున్నారు. దీంతో ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అక్క కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమిస్తుండగా.. తమ్ముడేమో కాంగ్రెస్జెండాను ఎగరనీయనంటూ ప్రతిన పూనుతున్నారు. ఇలా వీళ్లిద్దరూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. అటు విజయారెడ్డి, ఇటు విష్ణువర్ధన్రెడ్డి ఇద్దరు పీజేఆర్ వారసులు. గతంలో ఇద్దరు కాంగ్రెస్‌లో పనిచేశారు. జూబ్లీహిల్స్ నుంచి విష్ణువర్ధన్‌రెడ్డి, ఖైరతాబాద్‌లో విజయారెడ్డి పాలిటిక్స్ చేసుకుంటూ వచ్చారు. ఆ తర్వాత విజయారెడ్డి బీఆర్ఎస్‌లో చేరి కార్పొరేటర్‌గా కూడా ఎన్నికయ్యారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల ముందు విజయారెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లగా..విష్ణువర్ధన్‌రెడ్డి కారెక్కేశారు. అయితే పీజేఆర్ గతంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా పనిచేశారు. అప్పుడు జూబ్లీహిల్స్ బస్తీలు ఖైరతాబాద్ సెగ్మెంట్లోనే ఉండేవి. ఆ ఏరియాల్లో పీజేఆర్‌కు మంచి పట్టు ఉండేది. ఇప్పటికీ జూబ్లీహిల్స్‌లో పీజేఆర్‌కు పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు. ఈ ఈక్వేషన్‌లో అటు కాంగ్రెస్ విజయారెడ్డి ద్వారా..ఇటు బీఆర్ఎస్ విష్ణువర్ధన్‌రెడ్డితో పీజేఆర్ అభిమానులను, బస్తీ వాసులకు ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఇదే సమయంలో పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపు బాధ్యతను భుజాన వేసుకున్నారు. మాగంటి గోపీనాథ్ మరణంతో వచ్చిన ఈ ఉప ఎన్నికను పర్సనల్‌గా తీసుకున్న విష్ణువర్ధన్రెడ్డి..పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించుకునేందుకు శాయశక్తులా పనిచేస్తున్నారు.

ఆమె వెంటే ఉంటూ సొంత సోదరిలా ఆమె గెలుపే తన గెలుపుగా భావిస్తూ జూబ్లీహిల్స్ గల్లీ గల్లీ తిరుగుతున్నారు. తాను బతికి ఉన్నంతవరకు ఇక్కడ కాంగ్రెస్ జెండాను ఎగురనివ్వనంటూ భీషణ శపథం కూడా చేశారు విష్ణు. జూబ్లీహిల్స్‌లో కచ్చితంగా గులాబీ జెండా ఎగురుతుందని, ఆ బాధ్యత తానే తీసుకుంటున్నానని విష్ణువర్ధన్ రెడ్డి గంటాపథంగా చెబుతున్నారు. ఇలా జూబ్లీహిల్స్‌లో అటు అక్కా, ఇటు తమ్ముడు.. ఒకరు కాంగ్రెస్ కోసం, మరొకరు బీఆర్ఎస్ కోసం తీవ్రంగా శ్రమించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ఎందుకంటే వీళ్ళిద్దరూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అభ్యర్థులు కాదు. కానీ ఒకరు మాజీ ఎమ్మెల్యే అయితే, మరొకరు జీహెచ్ఎంసీ కార్పొరేటర్. విష్ణువర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యేగా రెండు సార్లు మాగంటి గోపీనాథ్‌పై పోటీ చేసి ఓడిపోయారు. కానీ ఇప్పుడు అదే మాగంటి కుటుంబం కోసం ఆయన సతీమణి సునీత తరఫున బీఆర్ఎస్‌ను గెలిపించుకునేందుకు పనిచేస్తుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది. జూబ్లిహిల్స్ నుంచి మళ్ళీ తాను ఎమ్మెల్యే కావాలని బలంగా కోరుకోవాల్సిన విష్ణువర్ధన్ రెడ్డి..ఇప్పుడు మాగంటి సునీత కోసం పనిచేయాల్సి రావడం ఆసక్తికరంగా మారింది. ఇక ప్రస్తుతంకార్పొరేటర్‌గా ఉన్న విజయారెడ్డి కూడా ఎప్పటినుంచో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అనుకుంటున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్న విజయారెడ్డికి అవకాశం మాత్రం రావడం లేదు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం సీరియస్‌గా పనిచేస్తూ..అధిష్టానం దృష్టిలో పడేందుకు..పార్టీ రాష్ట్ర పెద్దలను మన్ననలను పొందేందుకు విజయారెడ్డి ప్రయత్నం చేస్తున్నారట. జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే వచ్చే ఎన్నికల్లోనైనా తనకు ఖైరతాబాద్ టికెట్ దక్కడానికి ప్లస్ పాయింట్‌గా మారుతుందని లెక్కలు వేసుకుంటున్నారట విజయా రెడ్డి. ఫ్యూచర్ పొలిటికల్ ప్లాన్‌లో భాగంగా అక్కా కాంగ్రెస్ గెలుపుకోసం..తమ్ముడు బీఆర్ఎస్ విజయం కోసం శ్రమిస్తుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది.

## అద్దె కార్లను అమ్ముకున్న ఇద్దరు అరెస్టు

సికింద్రాబాద్ : యజమానిని మోసం చేసి అద్దెకు తీసుకున్న కార్లను విక్రయించి సొమ్ము చేసుకున్న వ్యక్తితో పాటు మరో ఇద్దరినీ చిలకలగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తూర్పు మండల డిసిపి బాల స్వామి తెలిపారు. నిందితుల నుండి ఏడు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఉప్పర్ బస్తీకి చెందిన ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి శ్రీ లక్ష్మీ లాజిస్టిక్స్ కంపెనీలో డ్రైవర్ గా విధులు నిర్వహించేవాడని పోలీసులు పేర్కొన్నారు. కంపెనీ యజమాని గణేశ్వర్ వద్ద వాహనాలను అద్దెకు తీసుకొని నెలవారిగా డబ్బులు చెల్లించేవాడని అన్నారు. ఆరు నెలల పాటు వ్యాపారం సాఫీగానే సాగినప్పటికీ అనంతరం నెలవారీ డబ్బులు చెల్లించకపోగా వాహనాలను తిరిగి ఇవ్వాలని యజమాను కోరడంతో వాటిని విక్రయించినట్లు చెప్పాడు. వెంటనే గణేశ్వర్ చిలకలగూడ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి ప్రవీణ్ కుమార్ ను అరెస్టు చేశారు. ప్రవీణ్ తన స్నేహితులైన రిజ్వాన్, అమరేందర్ లకు వాహనాలను విక్రయించినట్లు పోలీసులకు విచారణ చేయడంతో వారిని సైతం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# తేజస్వి యాదవ్ కు కష్టకాలమేనా..?



పాట్నా, అక్టోబరు 15: త్వరలోనే బీహార్ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆర్జెడి కలిసి పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయి. అధికార పార్టీ తప్పులను ఎక్కడికక్కడ ఎండగడుతున్నాయి. ఎన్నికల్లో గెలిస్తే తాను ముఖ్యమంత్రి అవుతానని తేజస్వి ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో ఆయన ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. పైగా తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్, తల్లి రబ్రిదేవి ముఖ్యమంత్రులుగా పనిచేసిన అనుభవం ఉండడం తేజస్వి యాదవ్ కు కలిసి వస్తుందని అక్కడ మీడియా ప్రచారం చేస్తోంది. ఇన్ని సానుకూల అంశాలు ఉన్న నేపథ్యంలో తేజస్వి యాదవ్ కు ఒక్కసారిగా షాక్ తగిలింది. అతడి తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఏకంగా కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. ఎందుకంటే లాలూ ప్రసాద్ యాదవ్ మంత్రిగా ఉన్నప్పుడు ఐ ఆర్ సి టి సి స్కాం జరిగింది. ఆ స్కాంలో లాలు కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు జారీ చేసింది. అదే కాదు విచారణకు ఖచ్చితంగా హాజరు కావాల్సిందేనని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు. దీంతో లాలూ ప్రసాద్ యాదవ్ వీల్ చైర్ లోనే విచారణకు హాజరయ్యారు. ఎన్నికల ముందు ఇలా జరగడంతో ఆర్జెడిలో ఒక్కసారిగా కుదుపు మొదలైంది. ప్రచారంలో దూసుకుపోతున్న ఆ పార్టీకి ఈ వ్యవహారం ఇబ్బందికరంగా మారింది. వాస్తవానికి అధికారంలోకి వచ్చి.. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలని తేజస్వి యాదవ్ భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ప్రచారం చేసుకుంటున్నారు. కానీ ఆయన ఒకటి అనుకుంటే.. ఢిల్లీ కోర్టు మరొకటి చేసింది. దీంతో ఆ పార్టీ శ్రేణులు ఒకసారిగా నిర్వేదంలో పడిపోయారు..ఆర్జెడి నాయకులు ఐఆర్సిటిసి స్కాం విషయంలో మాట్లాడేందుకు ఇష్టపడడం లేదు. రాజకీయంగా తమను దెబ్బ కొట్టడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని.. దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నదని ఆర్జెడి నేతలు ఆరోపిస్తున్నారు. తేజస్వి యాదవ్ కు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.. మరోవైపు బిజెపి నేతలు ఈ వ్యవహారంపై స్పందించారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని.. ఇందులో రాజకీయ కుట్రలకు ఎటువంటి అవకాశం లేదని చెబుతున్నారు. విచారణలో అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్పష్టం చేస్తున్నారు. కుంభకోణాలకు పాల్పడిన పార్టీకి ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదని వారు అంటున్నారు. మరోవైపు ఐఆర్సిటిసి స్కాం విషయంలో ఏవైనా సంచలన నిజాలు కనుక బయటికి వస్తే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఆర్ జె డి కి ఉండదని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

# ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ ఎగ్జామ్స్..



హైదరాబాద్, అక్టోబరు 16: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈసారి కాస్త ముందుగానే ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే ఏపీలో ఇంటర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రారంభంకానున్నట్లు ప్రకటన వెలువడింది. ఇందుక సంబంధించిన టైం టేబుల్ కూడా అక్కడి ఇంటర్ బోర్డు తాజాగా విడుదల చేసింది. ఇక ఇదే పంథాలో తెలంగాణ ఇంటరో బోర్డు కూడా అడుగులు వేస్తుంది. తెలంగాణలో కూడా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు నుంచే ప్రారంభించనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం నివేదికను పంపింది.ప్రభుత్వం ఆమోదం తెలియజేస్తే 2026 ఫిబ్రవరి 23 లేదా 25 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నాయి. ఈ మేరకు రెండు రకాల టైం టేబుళ్లను సర్కారుకు పంపారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్‌రెడ్డి కొనసాగుతున్నందున ఆయన ఆమోదం తర్వాతనే ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించనున్నారు. మరోవైపు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమై.. మార్చి 24వ తేదీతో ముగియనున్నాయి. సరిగ్గా ఇదే తేదీల్లో తెలంగాణలోనూ ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. లేదంటే ఒక రోజు అటుఇటుగా మొదలవుతాయి. అయితే ఏపీ కంటే ముందుగానే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు తెలంగాణలో పూర్తయ్యే అవకాశం ఉంది.గతంలో అంటే కరోనాకు ముందు ఫిబ్రవరి నెలాఖరులోనే పరీక్షలు మొదలయ్యేవి. కరోనా మహమ్మారి ప్రభావంతో ఇది కాస్తా మార్చికి మారింది. అప్పటి నుంచి మార్చిలోనే ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. అయితే ఫిబ్రవరిలోనే ఇంటర్ పరీక్షలు జరిగితే జేఈఈ మెయిన్, ఈఏపీసెట్, నీట్‌కు సన్నద్ధమయ్యే వారికి కాస్త వెసులుబాటు లభిస్తుంది. గత ఏడాది మార్చి 5న ఇంటర్ పరీక్షలు మొదలయ్యాయి. మరోవైపు జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమయ్యాయి. దాంతో ఇంటర్ పరీక్షలు రాసిన వారికి కేవలం 12 రోజులు మాత్రమే సన్నద్ధతకు లభించాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలకు దాదాపు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే పరీక్షలు మొదలైతే విద్యార్థులకు ఇతర నీట్, జేఈఈ వంటి పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం లభిస్తుంది.ఇదిలా ఉంటే మరోవైపు ఇంటర్ పరీక్షల ఫీజు పెంచాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపింది. ప్రాక్టికల్స్ లేని కోర్సులకు రూ.520, ప్రాక్టికల్స్ ఉండే పరీక్షలకు ఎంపీసీ, బైపీసీ, జువాలజీ గ్రూపులతోపాటు ఒకేషనల్ కోర్సులకు మొత్తం రూ.750 వరకు పరీక్ష ఫీజు కింద చెల్లిస్తున్నారు. ఇంటర్ బోర్డు ప్రతిపాదనలను రేవంత్ సర్కార్ ఆమోదిస్తే ప్రాక్టికల్స్ లేని కోర్సులకు రూ.600, ప్రాక్టికల్స్ ఉన్న పరీక్షలకు రూ.875 వరకు ఫీజు పెరిగే అవకాశం ఉంది.

# సాదా బైనామా ప్రక్రియ వేగవంతం

హైదరాబాద్, అక్టోబరు 15 : తెలంగాణలో తెల్లకాగితాలపై జరిగిన భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. 2014కు ముందు జరిగిన ఒప్పందాలకు అధికారిక గుర్తింపు లభించనుంది. అయితే పూర్తి ఆధారాలు లేకపోవడం, విక్రేతల అభ్యంతరాలు, ధరల డిమాండ్ వంటి సవాళ్లను రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెల్లకాగితాలపై ( సాదాబైనామా ) జరిగిన భూ కొనుగోళ్లను క్రమబద్ధీకరించే ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. దశాబ్దాలుగా పెద్దల సమక్షంలో కొనుగోలు చేసిన భూములకు అధికారిక గుర్తింపు లభిస్తుండటంతో లక్షలాది మంది రైతులు, వారి కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అయితే సుదీర్ఘ కాలం క్రితం జరిగిన ఈ లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి ఆధారాలు చూపడంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు ఇప్పుడు రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి విచారణను అత్యంత కీలకంగా మార్చాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల ఎకరాలకు సాదాబైనామా ఒప్పందాలు జరిగినట్లు అంచనా. ప్రభుత్వం 2020 అక్టోబరు నుంచి నవంబరు వరకు దరఖాస్తులను స్వీకరించగా.. 8.90 లక్షల అర్జీలు వచ్చాయి. అదే ఏడాది ఆర్వోఆర్–1971 చట్టం రద్దు కావడంతో న్యాయ వివాదం కారణంగా దరఖాస్తుల పరిశీలన నిలిచిపోయింది. ఈ ఏడాది ఆగస్టులో హైకోర్టు దరఖాస్తుల పరిశీలనకు, క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వడంతో ఈ ప్రక్రియకు మోక్షం లభించింది.ప్రస్తుతం ఆర్వోఆర్ 2025 చట్టం ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియ జరుగుతోంది. దీని ప్రకారం, 2014 జూన్ 2వ తేదీకి ముందు తెల్లకాగితాలపై జరిగిన ఒప్పందాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. భూ భారతి చట్టం సెక్షన్–6 ప్రకారం సాదాబైనామా క్రమబద్ధీకరణ అధికారాలు ఆర్డీవోకు కల్పించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి దస్త్రాన్ని ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అర్హత ఉన్న వారికి క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తారు. ఇందులో భాగంగా, కొనుగోలుదారులకు, విక్రయదారులకు నోటీసులు



జారీ చేస్తున్నారు.చాలామంది రైతుల వద్ద ఒప్పంద పత్రం మినహా ఇతర పహాణీలు లేదా శిస్తు రసీదులు వంటి పక్కా ఆధారాలు లేవు. 2016 తర్వాత జిల్లాల్లో జమాబందీ నిలిచిపోవడంతో పహాణీల్లోనూ సరైన సమాచారం అందుబాటులో లేకుండా పోయింది. చాలాచోట్ల భూములు కొనుగోలుదారుల ఆధీనంలో ఉన్నా, రెవెన్యూ రికార్డుల్లో మాత్రం విక్రయించిన యజమానుల పేర్లే కొనసాగుతున్నాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో ఈ యజమానులు ఇప్పుడు క్రమబద్ధీకరణకు అభ్యంతరం చెబుతున్నారు. కొనుగోలు జరిగిన తర్వాత యజమానులు చనిపోయిన కేసుల్లో, వారి కుటుంబ సభ్యులు భూముల క్రమబద్ధీకరణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. భూముల ధరలు భారీగా పెరిగిన కొన్ని ప్రాంతాల్లో, రికార్డుల్లో యజమానులుగా ఉన్న వ్యక్తులు క్రమబద్ధీకరణకు సహకరించడానికి ఎకరాకు కొంత ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో, రెవెన్యూ అధికారులు సాక్షుల వాంగ్మూలం తీసుకోవడం, క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించడంపైనే ఆధారపడి ఉన్నారు. ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియ లక్షలాది మంది రైతులకు అధికారిక హక్కులు కల్పించడంలో ఎంతవరకు విజయవంతమవుతుందో వేచి చూడాలి.

# కేసీఆర్ ఫోటో లేకుండా కవిత యాత్ర!

హైదరాబాద్, అక్టోబరు 16: భారత రాష్ట్ర సమితి బహిష్కృత నేత కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. నేరుగా ప్రజల వద్దే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. త్వరలోనే ఆమె జాగృతి జనం బాట పేరుతో రాజకీయ యాత్ర మొదలు పెట్టబోతున్నారు. ఈ నేపథ్యంలోనే తన రాజకీయ ప్రయాణాన్ని.. తన లక్ష్యాలను కవిత మరోసారి వివరించారు. ఈసారి కూడా తనదైన శైలిలో ఆరోపణలు, విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అగ్ర నాయకులు కేటీఆర్, హరీష్ రావు రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం చేస్తున్నారు. మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. గులాబీ పార్టీ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తుండగా.. కవిత కూడా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి ప్రజల వద్దే తేల్చుకోవడానికి సిద్ధమయ్యారు.జాగృతి జనం బాటకు సంబంధించి కవిత సంచలన విషయాలను వెల్లడించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకోవడానికి తాను ఈ యాత్ర చేపడుతున్నట్టు కవిత పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది కుంటుపడిపోయిందని.. ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారని.. ప్రభుత్వ పెద్దలు మాత్రం రైజింగ్ తెలంగాణ అంటూ నినాదాలు చేస్తున్నారని కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ ఏ విధంగా నష్టపోతుందో చెప్పడానికి తాను ఈ యాత్ర చేస్తున్నట్టు కవిత పేర్కొన్నారు. రాజకీయంగా కూడా తన స్థానాన్ని తెలంగాణ ప్రజల గుండెల్లో సుస్థిరం చేసుకోవడానికి అడుగులు వేస్తున్నట్టు కవిత వెల్లడించారు. యాత్రకు సంబంధించి విధివిధానాలు మరికొద్ది రోజుల్లో వెల్లడిస్తానని కవిత పేర్కొన్నారు.యాత్ర చేస్తున్న నేపథ్యంలో కవిత కెసిఆర్ ఫోటోలు లేకుండానే ప్రజల ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని కొంతమంది విలేకరులు కవిత ఎదుట ప్రస్తావించారు. దానికి ఆమె తనదైన శైలిలో సమాధానం చెప్పింది." కెసిఆర్ లాంటి వ్యక్తి కడుపున పుట్టడం జన్మజన్మల అదృష్టం. ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప అటువంటి భాగ్యం కలగదు. నాకు అది దక్కింది. కాకపోతే ఇప్పుడు రాజకీయంగా దారులు వేరయ్యాయి. అలాంటప్పుడు కేసీఆర్ పేరు చెప్పడం అనేది నైతికంగా సరైనది కాదు. చెట్టు పేరు చెప్పుకొని పండ్లు అమ్ముకునే దుస్థితి నాకు లేదు. నేను వేరే దారి చూసుకుంటున్న. గతంలో జాగృతి సంస్థను ఏర్పాటు చేసినప్పుడు నేను కేసీఆర్ ఫోటో పెట్టలేదు. జయశంకర్ సార్ ఫోటో మాత్రమే వాడుకున్నాం. రాజకీయంగా ఆలోచనలు వేరే విధంగా ఉన్నప్పుడు కెసిఆర్ ను స్మరించడం సరైన విధానం కాదని" కవిత క్లారిటీ ఇచ్చారు. ఇటీవల కవిత జాగృతి ఆధ్వర్యంలో లీడర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఉత్తరభారతంలో పెరుగుతున్న పారిశ్రామిక ప్రముఖులు

ముంబై, అక్టోబరు 15 : భారత దేశంలో 2025 సంవత్సరానికి సంపన్నుల జాబితా విడుదలైంది. ఏటా ఫోర్బ్స్ సంస్థ ఈ జాబితాను ప్రకటిస్తుంది.గత కొన్నేళ్లుగా ఈ జాబితాలో ఇద్దరు టాప్ 2లో ఉంటున్నారు. ఇక టాప్ 10లో ఉత్తర భారతీయుల ఆధిపత్యం కొనసాగుతోంది. ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ వంటి ఉత్తరాది పారిశ్రామిక ప్రముఖులు అగ్రస్థానాల్లో ఉన్నారు. ఇంధన,ఇన్ఫ్రాస్ట్రక్చర్, స్టీల్, టెలికామ్ వంటి రంగాల్లో ఈ వ్యాపారులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర వహిస్తున్నారు. ఈ ముగ్గురు వ్యాపారులు కలిపి లక్షల కోట్లు విలువ చేసే సంపదను నిర్వహిస్తున్నారు. బిలియనీర్ జాబితాలో మూడో స్థానంలో సావిత్రి జిందాల్, నాలుగో స్థానంలో సునీల్ మిట్టల్, ఐదో స్థానంలో శివ్ నాదార్ వంటి ప్రముఖులు ఉన్నారు.సంపన్నుల జాబితాలో దక్షిణ భారత వ్యాపారులు ఒకరిద్దరే ఉంటున్నారు. టాప్ 20 స్థానాల్లో ఒక్క దక్షిణ భారతీయుడు కూడా లేడు. దీనికి కారణాలు పరిశ్రమలు పరిమితి, పెట్టుబడి వాతావరణం, వ్యవహార సరళి భిన్నత్వం. ముఖ్యంగా పెద్ద పారిశ్రామిక, ఇంధన రంగాలు ఉత్తరాది ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయి. దక్షిణాది బ్రాండ్‌లు ఐటీ, మెడికల్, వినోద రంగాల్లో విజయవంతమవుతున్నప్పటికీ, విస్తృత ఆర్థిక శక్తి నిలిచేందుకు పెద్ద పారిశ్రామిక పెట్టుబడులు తక్కువగా ఉండటం వలన ఈ పరిస్థితి నెలకొంది.అయితే ఐటీ హబ్స్, స్టార్టప్‌లు, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో దక్షిణాది వ్యాపారులు పెద్ద పురోభాగాన్ని తీసుకున్నారు. కొత్త ఆవిష్కరణలు, డిజిటల్ సేవలు, సాంకేతిక రంగాల్లో వేగంగా ప్రగతిని సాధిస్తున్నారు. ఈ రంగాల్లో పెరుగుదలతో సమీప భవిష్యత్తులో వారి ప్రాధాన్యత మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఉత్తర భారత దేశం ఒక వైపు అగ్రి?ఇండస్ట్రీ, ఎనర్జీ,ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో గొప్ప నిపుణత కలిగి ఉంది. కొన్ని రాష్ట్రాలు (ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, హిమాచల్) భారీ పారిశ్రామిక కేంద్రాలు. రిలయన్స్, అద్దానీ గ్రూప్ వంటి దిగ్గజ సంస్థల కేంద్రాలు ఈ ప్రాంతంలో ఉండటం ఈ ప్రాంత ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తుంది. టెలికామ్యునికేషన్, బటాయిల్, స్టీల్, మైనింగ్ రంగాలు ఉత్తరాదిలో బలంగా ఉన్నాయి.పశ్చిమ భారత ప్రాంతాలు (గుజరాత్, మహారాష్ట్ర) వినియోగ వస్త్రాలు, రసాయనాలు, ఆటోమోటివ్, పవర్ ఉత్పత్తి రంగాల్లో ఆశ్చర్యకరమైన అభివద్ధి సాధించాయి. గుజరాత్ వాణిజ్య కేంద్రం, మహారాష్ట్ర ముంబై ఫైనాన్షియల్ హబ్‌గా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ స్థానం దక్కించుకున్నాయి.ఇస్టర్డ్ ప్రాంతం (పశ్చిమ బెంగాల్, ఒడిశా, భువనేశ్వర్) ఇంధన, సహజ వనరుల సేకరణ, తైవతి ప్రాసెసింగ్ రంగాల్లో విశేష ప్రగతి సాధించి, భారతదేశ ఆర్థిక విస్తృతిని విస్తరించడంలో సహకరిస్తుంది. ఇక్కడ పారిశ్రామిక సంస్థల పునఃసంస్కరణలు, ఆధునిక దిగుమతులు ప్రాప్తి చెందుతున్నాయి.భారత ఆర్థిక రంగం వివిధ రాష్ట్రాల్లో విభిన్న రంగాలు అధిపతులుగా నిలుస్తూ, దేశ అభివృద్ధికి దోహదపడుతోంది. ఉత్తరాది పరిశ్రమలు, పశ్చిమాది వాణిజ్యం, దక్షిణాది సాంకేతికత, ఇటీవలి స్టార్టప్ సంస్కృతులు భారత ఆర్థిక వృద్ధికి భాగస్వామ్యమవుతున్నాయి. 2025లో భారతదేశపు ధనవంతుల సంపద మొత్తం 1 ట్రిలియన్ డాలర్ల చుట్టూ ఉండగా, గత సంవత్సరం తో పోలిస్తే 9% తక్కువగా నమోదైంది. ఈ తగ్గుదల స్టాక్ మార్కెట్ చిరకాల ఒత్తిళ్ల కారణంగా కలిగింది. ఐటీ, ఇంధన, వాణిజ్య రంగాల్లో రూపాయిలో మిశ్రమ ప్రభావాలు కనిపిస్తున్నాయి.

# దుమ్ము రేపుతున్న కాంతారా



హైదరాబాద్, అక్టోబరు 16:ఈమధ్య కాలం లో భారీ అంచనాల మధ్య విడుదలై మొదటి ఆట నుండే తిరుగులేని పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సినిమా ఏదైనా ఉందా అంటే అది 'కాంతారా : చాప్టర్ 1. ఆ టాక్ కి తగ్గట్టే భారీ ఓపెనింగ్స్ అయితే వచ్చాయి కానీ, ఓపెనింగ్ వీకెండ్ తర్వాత వసూళ్లు దారుణంగా పడిపోయాయి అనేది వాస్తవం. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా పూర్తి స్థాయి లో బ్రేక్ ఈవెన్ మార్కుని దాటి సూపర్ హిట్ అవ్వాలంటే కచ్చితంగా 1200 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను రాబట్టాల్సిందే. అడ్వాన్స్ బేసిస్ మీద అంత వసూళ్లు రాకపోయినా,కనీసం 900 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను అయితే ఈ చిత్రం రాబట్టాలి. కానీ ఆ పరిస్థితులు ప్రస్తుతానికి అసలు కనిపించడం లేదు. ఇక తెలుగు వెర్షన్ లో అయితే ఈ చిత్రం డిజాస్టర్ ఫలితాన్ని సొంతం చేసుకుంది అనే చెప్పాలి.మొత్తం మీద ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు వచ్చిన వసూళ్లను పరిశీలిస్తే, అన్ని భాషలకు కలుపుకొని 645 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ప్రాంతాల వారీగా వచ్చిన వసూళ్లను ఒకసారి పరిశీలిస్తే కర్ణాటక ప్రాంతం నుండి 175 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, తెలుగు రాష్ట్రాల నుండి 94 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఆ తర్వాత తమిళనాడు నుండి 50 కోట్ల రూపాయిలు, కేరళ నుండి 45 కోట్ల రూపాయిలు, హిందీ + రెస్ట్ ఆఫ్ ఇండియా నుండి 180 కోట్లు, ఓవర్సీస్ మార్కెట్ నుండి 100 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. మొత్తం మీద షేర్ ని లెక్కగడితే 316 కోట్ల రూపాయిలు వచ్చిందట.తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాని 91 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసారట .

ఇప్పటి వరకు ఈ చిత్రానికి 60 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లు మాత్రమే వచ్చింది. బ్రేక్ ఈవెన్ మార్కుని దాటాలంటే 31 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లను రాబట్టాలి. తెలుగు రాష్ట్రాల నుండి 13 వ రోజున ఈ చిత్రానికి వచ్చిన వసూళ్లు 60 లక్షల రూపాయిల షేర్ మాత్రమే. ఇంత తక్కువ షేర్స్ వస్తే బ్రేక్ ఈవెన్ మార్కుని అందుకోవడానికి ఎన్నేళ్లు పడుతుంది?, కాబట్టి కమర్షియల్ గా ఈ సినిమా అన్ని భాషల్లోనూ డిజాస్టర్ ఫ్లాప్ అనే చెప్పాలి. ఇక దీపావళి కి అన్ని భాషల్లోను సినిమాలు ఉన్నాయి. ఒక్క టాలీవుడ్ నుండే నాలుగు సినిమాలు వస్తాయి. కాబట్టి కాంతారా థియేటర్స్ భారీగా తగ్గిపోతాయి. కాబట్టి ఇక తెలుగు రాష్ట్రాల నుండి రెండు మూడు కోట్ల రూపాయిల షేర్ కి మించి ఊహించలేం. కాబట్టి కమర్షియల్ గా ఒక పెద్ద ఫెయిల్యూర్ అని చెప్పొచ్చు.

Edited,Printed,Published and Owned by PALLA KONDALA RAO, H.No:5-13/1,Allapadu Road,Bonakal(Village,Post & Mandal),Khammam District-507204, Telangana State.
Printed at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah nagar, Gurralapadu (V), Tallampadu (Post), Khammam(Rural) Mandal, Khammam District, Pin-507170, Telangana State.
Published at H.No:11-3-17/1, Beside Ankura Hospital,Balaji Nagar, Khammam-507002, Telangana State, EDITOR : PALLA KONDALA RAO RNI. No. TELTEL/2017/74161